తీన్మార్
తెలుగు దినపత్రిక

## మరింత ఉధృతంగా కార్మిక కర్షక పోరాటాలు

ఎట్టుబడిదారీ వ్యవస్థలో రోజురోజుకు తీవ్రమౌతున్న సంక్షోభాలు, గతంలో ఎన్నడూ లేని విధంగా కరోనా మహమ్మారి విస్తరణ, ప్రపంచం గత ఎనిమిది దశాబ్దాలలో ఎరుగని వరుస రెండవ మాంద్యం...వంటి అంశాలు నయా ఉదారవాద నమూనా యొక్క డొల్లతనాన్ని, అనాగరికతను బహిర్గతం చేశాయి. పెరుగుతున్న అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, ఆకలి, మెజారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న వ్యాధుల పట్ల పాలక పక్షాలు తీవ్రమైన ఉదాసీనతతో కూడిన వైఖరిని అవలంభించాయి. ఇదే సమయంలో, మహమ్మారి వలన ఏర్పడిన అత్యంత వినాశకర పరిస్థితిలో కూడా అతి కొద్దిమందిగా ఉన్న కార్పోరేట్ కుబేరులకు గరిష్టంగా లాభాలు సమకూర్చే పనిలో నిమగమైంది. మహమ్మారి వ్యాపించిన గత రెండు సంవత్సరాల కాలంలో ప్రపంచ జనాభాలో 99 శాతం ప్రజలందరి రెండు రెట్ల సంపదను ప్రపంచంలోని 1 శాతం ధనవంతులు పోగు చేసుకున్నారు. భారత దేశంలోని ప్రజలు అప్పులతో, పేదరికం, నిరుద్యోగం, ఆకలితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో, బిజెపి ప్రభుత్వానికి అనుకూలమైన ఆప్తమిత్రులు సంపదను కూడబెట్టుకోవడాన్ని చూస్తున్నాం. భారత దేశంలోని 40 శాతానికి పైగా సంపద జనాభాలో 1 శాతం వద్ద ఉన్నది. భారత దేశంలోని బిలియనీర్ల సంఖ్య 2021లో 102 నుండి 166కు పెరిగింది. దీనికి భిన్నంగా, ప్రపంచంలోనే అత్యధికంగా, 23 కోట్ల మంది భారత ప్రజలు పేదరికంలో నివసిస్తున్నారు. అత్యంత దారుణమైన తిరోగమనంతో కూడిన అనాగరిక చర్య ఏమంటే లాక్‌డౌన్ సమయంలో వలస కార్మికులు తాము వున్న ప్రదేశం నుండి ఒకేసారి సామూహిక వలసలు చేపట్టవలసిరావడం, ఆక్సిజన్‌తో పాటు, కనీస ఆరోగ్య వసతుల కొరత వల్ల గంగానదిలో శవాలు తేలడం. అదే సమయంలో కార్పొరేట్, మతతత్వ పాలకులు 'పి.ఎం కేర్స్' పేరుతో కోట్ల రూపాయలను పోగు చేసుకున్నారు. ఇదే సందర్భంలో వారి ఆశ్రితులు సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను ఇతర వనరులను స్వాధీనం చేసుకొని, సంపదలను కూడబెట్టుకున్నారు. గత ఎనిమిదేళ్ల మోడీ బిజెపి పాలనను గమనించినట్లయితే, గతంలో ఎన్నడూ ఎరుగని విధంగా రైతాంగం, వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు, నిరుద్యోగ యువతతో పాటు భారీ సంఖ్యలో నాలుగు లక్షల పైగా ప్రజలు నిస్పృహతో ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయ సంక్షోభం తీవ్రమై ప్రజలు, రైతాంగం పేదరికంలోకి నెట్టివేయబడటమే కాక, తమ ఉపాధికి అవసరమైన కనీస వనరులను కోల్పోయారు. ఈ దుర్భర పరిస్థితి నుండి దృష్టి మళ్లించేందుకు మతపరమైన విభజనలను సృష్టిస్తున్నారు. అల్ప సంఖ్యాక వర్గాలపై, బలహీన వర్గాలపై దాడులు చేస్తున్నారు. నయా ఉదారవాద విధానాలను నిరోధించేందుకు ప్రపం చవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం సుదీర్ఘ పోరాటాలు నిర్వహించాయి. భారతదేశంలో కూడా సామూహిక ప్రజా పోరాటాలను నిర్వహించి చారిత్రికమైన విజయాలను సాధించాయి. తద్వారా నిరంకుశ ప్రభుత్వం తన విధానాలను, అనివార్యంగా వెనక్కి తీసుకునేట్లు చేయగలిగాయి. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) స్వతంత్రంగా పోరా టాలు నిర్వహించి, నూతన ప్రాంతాలకు విస్తరించింది. ఎఐకె ఎస్ నవంబర్ 2016లో స్వతంత్రంగా నిర్వహించిన కిసాన్ సంఘర్ష్ జాతా, కిసాన్ సంఘర్ష్ ర్యాలీ, నరేంద్ర మోడీ వినాశకర నోట్ల రద్దుకు వ్యతిరేకంగా నిర్వహించబడిన మొట్టమొదటి అఖిల భారత నిరసన కార్యక్రమం. రాజస్థాన్ రైతాంగం నిర్వహించిన పోరాటాలు, నాసిక్ నుండి ముంబాయి వరకు రైతులు నిర్వహించిన కిసాన్ లాంగ్ మార్చ్ బిజెపి ప్రభుత్వాలను ఓడించి, అనివార్యంగా డిమాండ్లను అంగీకరించేట్లు చేసింది. ఆవిధంగా బిజెపి ప్రభుత్వ మెడ వంచవచ్చన్న స్పష్టమైన సందేశాన్నిచ్చింది. ఈ పోరాటాలు ప్రజల అవగాహనా శక్తిని పెంచడమే కాక, వారిలో విశ్వాసాన్ని పెంపొందించాయి. ఆల్ఇండియా కిసాన్ సభ, సమస్యల ప్రాతిపదికన ఐక్యతను, ఐక్య పోరాటాలను నిర్మించడంలో చొరవ చూపింది. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ అనాగరిక భూమి సేకరణ ఆర్డినెన్సును వెనక్కు తీసుకోవడంలో భూమి అధికార్ ఆందోళన్ అవిశ్రాంత పోరాటాలు ప్రధాన పాత్ర పోషించాయి. ఐక్య పోరాటం ద్వారా నిరంకుశ, కార్పోరేట్, మతతత్వ ప్రభుత్వానికి మొట్టమొదటి అపజయాన్ని అందించాయి. ఆల్ ఇండియా కిసాన్ కోఆర్డినేషన్ సంఘర్ష్ సమితి, సమస్యల ప్రాతిపదికన ఆల్ ఇండియా కిసాన్ సభతో పాటు, 250 రైతు సంస్థలు... గిట్టుబాటు ధరల కోసం, అప్పుల బారి నుండి విముక్తి కోసం, భారీ ఎత్తున సమీకరణలు నిర్మించడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. కేంద్ర కార్మిక సంఘాలు సైతం ఐక్య పోరాటాలను నిర్వహించడం ఈ విషయంలో చెప్పుకోదగిన అంశం. ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాయి. కార్పోరేట్ అనుకూల, మతతత్వ, నయా ఉదారవాద విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాన్ని పోరాటాలతో కట్టడి చేయడానికి కార్మిక వర్గం, రైతాంగం చైతన్యవంతమైన ఐక్య ఉద్యమాలను నిర్మించాయి. ఆల్ ఇండియా కిసాన్ సభ, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘాల ఒక దశాబ్ద కాలపు నిరంతర కృషి, ఐక్యత ద్వారా ఇది సాధ్యమైంది. 2018లో కార్పొరేట్ మీడియా ఎర్రజెండా మీద కారు కూతలు కూస్తున్న, రాస్తున్న సమయంలో ఎఐకెఎస్, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో అత్యంత సమరశీల పోరాటాలు జరిగాయి. ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఉధృత ప్రచారంతో పాటు స్వచ్ఛందంగా కోర్టు అరెస్టులకు సిద్ధపడటం, జైల్ భరో కార్యక్రమాలు నిర్వహించాయి. దేశవ్యాప్తంగా ఐదు లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. సెప్టెంబర్ 5న, కార్మిక, కర్షక ఐక్యతను బలపరుస్తూ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ప్రదర్శన జరిగింది. ఈనిరంతర పోరాటాలు మోడీ నాయకత్వంలోని నిరంకుశ, కార్పొరేట్, మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టించాయి. కరోనా మహమ్మారి వ్యాపించి ప్రపంచమంతా వ్యాధితో పోరాడుతున్న లాక్‌డౌన్ కాలంలో అన్నిచోట్ల భయంతో కూడిన వాతావరణం నెలకొంది. లాక్‌డౌన్ విధించిన నెల రోజుల లోపే ఈ మూడు సంఘాల చొరవతో ఆర్థిక సహకారం కోసం, ఆహార భద్రత, గ్రామీణ ఉపాధి చట్టం ప్రకారం ఉపాధి, నిరుద్యోగ వేతనాలు, సార్వత్రిక వైద్య, ఆరోగ్య సౌకర్యాలు, సామాజిక భద్రతల కోసం డిమాండ్ చేస్తూ కార్మిక వర్గం ముందుకు వచ్చింది.

# ప్రవళిక ఆత్మహత్యకు సిఎం కేసీఆర్ దే బాధ్యత

**- ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కేసీఆర్ కు చిత్తశుద్ధిలేదు**

**సిర్పూర్ గడ్డపై గెలిచేది బీఎస్పీయేనని ధీమా**

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

వరంగల్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాకు చెందిన నిరుద్యోగి ప్రవళికది అత్మహత్య కాదు, ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. కాగజ్ నగర్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేతగానితనంతో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలు, పరీక్షల వాయిదాలతో నిరుద్యోగుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. టీఎస్పీఎస్సీ పోటీ పరీక్షల కోసం గత రెండేళ్లుగా అశోక్ నగర్ లో శిక్షణ తీసుకుంటున్న ప్రవళిక పేపర్ లీకేజీలు, గ్రూప్ -I రద్దు, ఎన్నికల కోడ్ అమలు కారణంగా గ్రూప్-II, డీఎస్సీ పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైహా ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. నిరుద్యోగులు అధైర్యపడకుండా ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. పదేళ్లు కాలయాపన చేసి లక్షలాది మంది నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దెదించాలని కోరారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా నిర్మించే తుమ్మిడిహాట్టి ప్రాజెక్టు పూర్తి చేయడంలో కేసీఆర్ కు చిత్తశుద్ధిలేన్నారు. తుమ్మిడిహాట్టి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.900 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ పూర్తయినా




ప్రాజెక్టు పూర్తికాలేదన్నారు. కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసమే కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ చేసి,ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను ఎడారిగా మార్చారని ఆరోపించారు. సిర్పూర్ లో జరిగే ఎన్నికలు ఆధిపత్య బీఆర్ఎస్ పార్టీకి ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న బీఎస్పీకి మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంగా అభివర్ణించారు. తెలుగు రాష్ట్రాల్లో అపర కుబేరుల జాబితాలో అందరూహౌఆధిపత్య కులాలకు చెందిన వారేనన్న ఆయన ఒక్కరు కూడా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మత మైనారిటీలు లేరన్నారు. నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన్న స్థితిలో ఉన్నాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ గడ్డపై గెలిచేది బీఎస్పీనేనని ధీమా వ్యక్తం చేశారు. ఓట్లు వేసే ముందు ప్రజలు ఒక్కసారి ఆలోచించి బీఎస్పీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల నుంచి భారీ సంఖ్యలో బీఎస్పీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన నీలి కండావాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చింతల మానేపల్లి బీఆర్ఎస్ ఎంపీటీసీ జాడీ తిరుపతి, కాంగ్రెస్ కు చెందిన గుండెపేట మాజీ సర్పంచ్ దుర్గం యశ్వంత్, తాడేపల్లి మాజీ సర్పంచ్ బండు అల్లూరి, బిజెపి నుంచి నాగపురి బండు,ఆర్య సంఘం అధ్యక్షులు ప్రకాష్ ల సమక్షంలో 500 వందల మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా మహిళా కన్వీనర్ సిడెం జ్యోతి, అసెంబ్లీ అధ్యక్షులు డోకే రాజన్న, ముస్తఫీజ్ హుస్సేన్, తన్నీరు పోచం, షబ్బీర్ హుస్సేన్, సీతానగర్ ఎంపీటీసీ జామున మహేష్, నక్క మనోహర్, సిద్ధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

**మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి: డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

బంగారు తెలంగాణ దేశంలోనే నెంబర్-1 అంటూ మాటల గారడీలతో ఊదరగొట్టే ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ కార్మికులకు గత 3 నెలలుగా జీతాలు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వాన్ని నడుపుతున్నాడని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను కలిసి, వారికి సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడుతూ గత పది ఏళ్లుగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటిఆర్ ఈ దుస్థితికి సమాధానం చెప్పాలి. తక్షణమే మున్సిపల్ కార్మికులకు 3 నెలల బకాయి జీతాలు చెల్లించి, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# నిరుద్యోగిని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే

**- పదేండ్ల కెసిఆర్ పాలనలో నిరుద్యోగులపై అడుగడుగునా నిర్లక్ష్యం**

**- ఎన్నికల సన్నద్ధంపై ఉన్న శ్రద్ధ , పరీక్షల నిర్వహణపై కేసీఆర్ కు లేకపాయే**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**

ములుగు, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): ప్రవళిక మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆమె ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనేనని, కేసీఆర్ కు ఎన్నికల సన్నద్ధంపై ఉన్న శ్రద్ధ, పరీక్షల నిర్వహణపై లేకపాయేనని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ అన్నారు. శనివారం సాగర్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ హైదరాబాద్ అశోక్ నగర్ హాస్టల్ లో మరణించిన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం జిక్కాజి పల్లే కు చెందిన నిరుద్యోగిని ప్రవళిక మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని టి.ఎస్.పి.ఎస్.సిలో జరుగుతున్న అవకతవకల మూలన, పరీక్షలు రద్దు చేయడం పోటీపడి రాసిన పరీక్షలు గ్రూప్ 1 పరీక్షలు 2సార్లు రద్దు చేయడం, గ్రూప్ 4 లాంటి రిజల్ట్ రాకపోవడం, గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం ప్రభుత్వ నిర్లక్ష్యం మూలాన దొడ్డి దారిన ఉద్యోగాలు చేతులు మారుతున్నాయనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళికకు తగిన న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. చనిపోయిన ప్రవళిక కు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రవళిక స్వగ్రామమైన జిక్కాజి పల్లే లో ప్రవళిక అంత్యక్రియలకు విద్యార్థి సంఘాల నాయకులను అనుమతించకుండా పోలీసుల నిర్బంధాల నడుమ ఆమె అంత్యక్రియలు చేయడం చూస్తుంటే ప్రభుత్వానికి ఎంత భయముందో తెలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడదని, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లో ఎన్నికల కోడ్ ఉంటుందని తెలిసిన కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరించడం వల్లే పరీక్షల్లో తప్పులు, లీకేజీ లు జరిగాయనీ, గ్రూప్ 1 రద్దు, గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలు ఇప్పుడు వాయిదాకు కెసిఆర్ నే కారణమని, ఆనాడు పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తే నేడు వాయిదా పడేవి కావని అలాగే గత 9 ఏళ్లుగా మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరిన పట్టించుకోకుండా ఎన్నికల ముందు నోటిఫికేషన్లు వేసినట్లు వేసి తప్పులు చేస్తు పరీక్షల రద్దులు, మళ్ళీ నిర్వహణ తేదీల ప్రకటన, ఎన్నికల కోడ్ రావడం పరీక్షలు వాయిదా అంటే నిరుద్యోగుల పట్ల కెసిఆర్ వ్యవహరించిన తీరు ఇప్పటికైనా నిరుద్యోగులు గుర్తించాలని, ఎన్నికల కోసం సంవత్సరం ముందు నుంచి సన్నద్ధమయే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల




కోడ్ రాకముందు ఉద్యోగ నియామకా పరీక్షలు నిర్వహించాలన్న శ్రద్ధ లేదంటే నిరుద్యోగ యువత అంటే కెసిఆర్ కి ఎంత వివక్షతో అర్థమవుతుందని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి నిరుద్యోగులు సిద్ధం కావాలని కుమ్మరి సాగర్ అన్నారు.

# ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుకుని ప్రయాణం చెయ్యొద్దు

**- 50 వేల టార్గెట్.....మించితే అంతే....**

**- ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు**

**- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా హెచ్చరిక**

**- పట్టుబడిన డబ్బులు, వస్తువులు విడుదలకి జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): ఎన్నికల వేళ ప్రయాణాలు చేసే ప్రజలు ఎక్కువ మొత్తంలో డబ్బులు దగ్గర పెట్టుకుని ప్రయాణాలు చెయ్యొద్దు అని 50 వేల రూపాయలు మించి దగ్గర ఉండి పట్టుబడితే, డబ్బులు సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనల ప్రకారము అమలు చేయాలని, ఎవరు నియమావళి ఉల్లంఘించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా హెచ్చరించారు. జిల్లాలో పోలీసు ఎఫ్.ఎస్.టి. బృందాలు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న రూ.



50 వేలకు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు "జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ" ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులతో ఆయన శనివారం నాడు సమావేశమయ్యారు. విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో జిల్లా సహకార అధికారి కార్యాలయం ఉందని తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తములో నగదు తెసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే



తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్ళేవాళ్ళు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకొనుటకు సరైన ఆధారాలతో ధరఖాస్తు చేసుకోవడానికి గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీనివాస రావు ను నెంబర్ 9100115660 ను సంప్రదించాలని తెలిపారు. సమావేశములో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి. హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరీ అధికారి ఆర్.సురేశ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవద్దు

**- నిరుద్యోగుల పక్షాన బిఎస్పి**

**- ఇబ్రహింపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్**

**- పెద్ద అంబర్ పేట్ లో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం**

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): ఇబ్రహింపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో,పోటీ పరీక్షల వరస లీకులు, వాయిదాలతో మనస్థాపానికి గురైన నిరుద్యోగి ప్రవళిక ఆత్మ హత్యకు నిరసనగా పెద్ద అంబర్ పేట్ లో చెక్ పోస్ట్ కూడలి, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

నీళ్ళు, నిధులు, నియామకాల కోసం 12 వందల మంది నిరుద్యోగ విద్యార్థి అమరుల త్యాగఫలితంగా కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్క అంశం నెరవేరకపోగా పైగా ఉద్యోగాల కోసం నిరుద్యోగ విద్యార్థులు ఆత్మ హత్యలకు పాల్పడటం అనేది కేసీఆర్ పాలన విఫలం అయ్యింది అనేదానికి నిదర్శనం అని అన్నారు. విద్యార్థి నిరుద్యోగ అత్మ హత్యలకు ఈ కెసిఆర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని బిఎస్పి పార్టీ డిమాండ్ చేస్తూ, మనం ఇప్పటికైనా మన పిల్లలకు,మన కుటుంబాలకు అండగా నిలిచి మన బహుజన బిడ్డల కోసం, నీరుధ్యోగుల కోసం, రైతులు,కౌలు రైతులు, కార్మికులు, కాంట్రాక్టు





కార్మికుల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడే మన నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి అండగా ఉంటూ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఈ రాష్ట్రంలో నే కాదు ఈ దేశములో కూడా నిరుద్యోగుల ఆత్మహత్యలు జరగవనీ చెప్పారు. కెసిఆర్ ఇంకా ఎంత మంది నిరుద్యోగులను పొట్టనపెట్టుకుంటారు అంటు, నిరుద్యోగులు అధైర్య పడొద్దు వచ్చేది బహుజన రాజ్యం అందరి బ్రతుకులు మారబోతున్నాయి అని గ్యార మల్లేష్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహింపట్నం రాష్ట్ర ఇ సి మెంబర్ గ్యార జగన్, జిల్లా ఇంఛార్జి పల్లాటి రాములు, అసెంబ్లీ ఇంచార్జ్ గోపగళ్ల దాస్, అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి, కమిటీ నాయకులు, మహేశ్వరం అసెంబ్లీ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, కమిటీ నాయకులు, మలక్ పేట్ అసెంబ్లీ అధ్యక్షులు అడేపు లక్ష్మణ్ మహారాజ్, కమిటీ నాయకులు, మహిళా నాయకురాల్లు ప్రసన్న కుమారీ యాదవ్, లలిత, మాధవి, సోను, చిట్టి, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు మచ్చ మహేందర్, ప్రధాన కార్యదర్శి బంగారు మైసయ్య, తుర్క యంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గట్టు నరసింహ, కడారీ సుధాకర్, దొడ్ల ప్రేమ్ రాజ్, బంగారు బాలకృష్ణ, ఏర్పుల నందు, బంగారు శివ కుమార్, వంగూరి రమేశ్, కందికంటి నవీన్, కందికంటి శివ, బంటి, శివ, నీరుడు సాయి, మబ్బు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం లో వృద్ధులకు చీరలు పంపిణీ

**- లయన్స్ క్లబ్ నేరేడుచర్ల**



నేరేడుచర్ల, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు సావిత్రమ్మ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు 18 మందికి చీరలను పంపిణీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు వృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనాధలకు మరియు వృద్ధులకు సేవలు అందించడం గర్వంగా ఉందని తెలియ జేశారు లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి అనాధలకు సేవలను విరివిగా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిలకర రామస్వామి జెడ్ సి.ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, డిసి బట్టు మధు, పూర్వ అధ్యక్షులు బి శ్రీరామ్ రెడ్డి, సుంకర క్రాంతి, కె.శ్రీనివాస్, క్లబ్ సభ్యులు జి.సత్యనారాయణ, కె. సూర్యనారాయణ రెడ్డి, కె.రంగారెడ్డి, ఎం.రవీందర్ రెడ్డి, జి.రంగారెడ్డి, ఎస్కే యూసఫ్, విశ్వనాథ్, ఆర్.విజయ్ కుమార్, వి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే



నేరేడుచర్ల, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్):.నేరేడుచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ఉట్కూరి సైదులు మాట్లాడుతు నిరుద్యోగ యువతి గ్రుప్ - 2 అభ్యర్ధి ప్రవళిక ఆత్మహత్య కు ముమ్మాటికి ప్రభుత్వం మరియు టిఎపిఎస్సి నే కారణమని ఆయన అన్నారు. తెలంగాణా రాష్ట్ర సర్కార్ గ్రుప్స్ పరీక్షలు సకాలంలో సక్రమంగా నిర్వర్తించక ఆ పరీక్షలు వరుస లీకులతో విసుగు చెందిన నిరుద్యోగి ప్రవళిక తన తల్లిదండ్రులకు లేఖ రాసి ఆత్మహత్యకు పాలుపడిందని ఆయన అన్నారు. తాను గ్రుప్ - 2 ఉద్యోగం సాధించి తన తల్లిదండ్రులను పోసించాలని, తాను సంఘంలో గౌరవంగా బ్రతకాలని బావించిన ప్రవళిక తన కలలు కల్లలైనవని ఇక ఈ ప్రభుత్వం ఉద్యోగాలు నియమించడం జరగని పని గా బావించి ఆత్మహత్యకు పాలుపడిందని ముమ్మాటికి ఇది ప్రభుత్వ హత్యేనని ఆయన అన్నారు. రేపు జరగబోయే అసంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు నిరుద్యోగులు ఓటుతో తగిన బుద్ది చెప్పుతారని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రోళ్లవారి గ్డుడెం గ్రామశాఖా అధ్యక్షులు బారీ సోమన్న మరియు పెంచికల్ దిన్న గ్రామశాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, రామ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు**







పాలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ పాఠశాలలో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల పూలవనంలా మారింది. అంబరం నుంచి సంబురంగా అవని మీదికి వంగిన పూల సింగిడిని తలపించింది. రంగురంగుల పూల హంగులతో బతుకమ్మ వికసించింది. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, టేకు, గుమ్మడి, కలువ, బంతిపూలతో బతుకమ్మలను తయారు చేసి గౌరమ్మతో పూజించారు. విద్యార్థులు కూసుమంచి సెంటర్ లో కోలాటాలు ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. చిన్నారులు బతుకమ్మ చుట్టూ సీతాకోకచిలుకల్లా తిరుగుతూ లయబద్ధంగా నృత్యాలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి, పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి గ్రామ సర్పంచ్ చెన్న మోహన్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అంటేనే మతసామరస్యానికి, క్రమశిక్షణకు, ఉత్తమ విద్యకు మారుపేరని పాఠశాల కరస్పాండెంట్ ను కొనియాడారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ అందమైన రంగురంగల పూలతో ప్రకృతిలో మమేకమై పేర్చే పూల పండగ బతుకమ్మ అని, దీనిని పండగల మాత్రమే కాకుండా శాస్త్రీయ పరంగా కూడా పూలలో దాగి ఉన్న ఔషధ గుణాలు అన్ని నీటిలోని కాలుష్యాన్ని తొలగించి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పాఠశాల ఇంచార్జ్ జాహ్నవి, పాపారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు పోరాటం ఆగదు

**- యాచారం మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మంద లింగం**



యాచారం, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): పీడిత వర్గాల ఆశాజ్యోతి మహాజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విశ్వరూప మహా జన పాదయాత్ర వాల్పోస్టర్ల విడుదల కార్యక్రమము ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం మాల్ చౌరస్తాలో మండల ఇంచార్జి మంద లింగం ఆద్వర్యం లో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ కొమ్ము మహేష్ పాల్గొని నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి వాడ నుండి గ్రామం నుండి మండలం నుండి ప్రతి మాదిగ 59 మాదిగ ఉప కులాలకు సంబంధించిన ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క వర్గీకరణ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. అదే విధంగా ప్రతి గ్రామంలో నుండి కనీసం ఒక రెండు నుంచి నాలుగు భారీ వాహనాలు సిద్ధం చేసుకుని గడపగడపకు ఈ యొక్క వర్గీకరణ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ నియోజకవర్గం ఇంచార్జ్ కందికంటి జగన్, వికలాంగుల సంఘం అధ్యక్షుడు ఎండి సలీం, ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లవెల్లి పోచయ్య, చిన్నోల రవి, జాపాల జంగయ్య, మస్కు హరికృష్ణ, ఎర్రం సురేష్, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తలు సమావేశం

**- ప్రసంగించిన ఎన్నికల ఇంచార్జ్ బసవరాజు**



వనపర్తి టౌన్, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి అసెంబ్లీ బిజెపి ఎలక్షన్ ఇంచార్జ్ గుల్బర్గా ఎమ్మెల్యే బసవరాజు పెబ్బైర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కార్ అని, కార్యకర్తలు ఎవరు అధికార పార్టీ ప్రలోభాలకు, బెదిరింపులకు భయపడొద్దు, కేంద్రంలో మన బిజెపి ఎన్నో అభివృద్ధి పనులు, పథకాలు ప్రవేశపెట్టిందని, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన జరుగుతుందని చెప్పారు. తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు. అలాంటి తెలంగాణ లో అమరవీరుల కుటుంబాలకు పదవులు ఇవ్వకుండా కేవలం కేసీఆర్ కుటుంబంలోని వ్యక్తుల మాత్రమే పదవులు అనుభవిస్తున్నారని, నీళ్ల, నిధులు, నియామకాలు వస్తాయని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిధులు, నియామకాలు కేవలం కేసీఆర్ కుటుంబంలోకి పోతున్నాయని బసవరాజు పేర్కొన్నారు. ఈసారి తెలంగాణలో బిజెపి రావడం ఖాయమని, ప్రతి బిజెపి కార్యకర్త అభిమాని బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు సాగుతూ బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పేదల మనిషి ఎమ్మెల్యే కందాళనే గెలిపించాలి

**- ఎంతో మందికి ఉచిత వైద్యం అందించి అండగా నిలబడ్డారు**

**- మా గ్రామ ప్రజలు అందరూ ఎమ్మెల్యే కందాళ వెంటే**

**- నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు**



పాలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): పేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కందాళను గెలిపిస్తే చాలా మంది పేదలకు మంచి జరుగుతుందని నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు అన్నారు. తీన్మార్ న్యూస్ ప్రతినిధి శనివారం ఆయనను పలకరించగా పలు విషయాలను పంచుకున్నారు. గత20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను, కానీ ఇంత మంచి మనసున్న ఎమ్మెల్యే నీ మాత్రం ఇప్పటివరకు చూడలేదు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎన్నో మంచి పనులు చేస్తున్నారు. ఎవరైనా చనిపోతే ఆర్థిక సహాయం మొదలు పెట్టారు. ఎన్నో గుడులకి, బడులకు సహాయం చేశారని తెలిపారు. మా గ్రామంలో కూడా గుండె సంబంధిత, కిడ్నీ డిసీజ్, పెరల్సిస్ వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అనేక మందికి హైద్రాబాద్ లోనీ కార్పొరేట్ వైద్యం అందించి ప్రాణాలు కాపాడారు. ఈ రోజుల్లో ఉచిత విద్య, వైద్యం ప్రజలకు తన సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాత్రమే అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఆయనను పార్టీలకు అతీతంగా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే తమ గ్రామమైన నాయకన్ గూడెం గ్రామంలో ప్రజల మద్దతుతో మండలంలోనే అత్యధిక మెజారిటీ ఓట్లు వేపించి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచన చేసి ఎమ్మెల్యే కందాళను మరో సారీ ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు.

# సడక్ బంద్ లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు





పాలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): తిరుమలాయపాలెం మండల కేంద్రములో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి వెంటనే నూతన బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల జీవితం తో చెలగాటం అడుతుందని ఆయన ఆరోపించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా డిఎస్సీ పోస్టులను 13,500 కు పెంచాలన్నారు. పరీక్షల రద్దుకు సంబంధించి పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు మూడు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం

**- రాత్రికి రాత్రే రూము నిర్మాణం**

**- తెల్లవారిసరికే ఇంటి నెంబరు**

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు**



జవహర్ నగర్, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అది ప్రభుత్వ భూమి అని తెలిసినా ఒక ప్రైవేట్ వ్యక్తి రాత్రికి రాత్రి ఇంటి నిర్మాణం చేపట్టి తెల్లవారేసరికి ఇంటి నెంబర్తో దర్జాగా కూర్చున్నాడు. ఇంతకుముందే ఎమ్మార్వో అనిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథం, ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించిన అవేమీ పట్టించుకోకుండా రాత్రికి రాత్రే రూము నిర్మించి ఇంటి నెంబర్ కూడా వేశారు. జవహర్ నగర్ లోని లక్ష్మీ నరసింహ కమాన్ ను అనుకొని ఉన్న బీరప్ప గడ్డలో సర్వేనెంబర్ 691, 689లో అక్రమంగా రూమును నిర్మించి మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతున్నాడు. ఆలేరు రమేష్ అనే వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టి ఆ నిర్మాణానికి ఇంటి నెంబర్ మరి పేరు రాశాడు, ఏ రమేష్ హౌస్ నెంబర్ 33- 2124/5, ఇది ఎలా సాధ్యమైందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు ఇంటి నెంబర్ పై విచారణ చేసి అక్రమదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాప్రా తాసిల్దార్ మరియు జవహర్ నగర్ మున్సిపల్ కూమిషనర్ ను స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ అసమర్ధత వల్లే నిరుద్యోగుల ఆత్మహత్యలు

**- బిఆర్ఎస్ ను ఓడిస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు**

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి**



హనుమకొండ, అక్టోబర్ 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత వల్లే తొమ్మిదేళ్లలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని బిఆర్ఎస్ ను ఓడిస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని, యువత సిద్ధం కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. హనుమకొండ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు జరిగింది ఏమీ లేదని, అదిగో ఉద్యోగం ఇదిగో ఉద్యోగాలు ఉద్యోగాల జాతర అని ప్రకటనలతో మోసం చేసింది తప్ప, ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. మరోసారి అధికారంలోకి రావడం కోసంహడావిడిగా నోటిఫికేషన్లు విడుదల చేయడమంటేనే యువతను మోసం చేసినట్లని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది నిరుద్యోగులు, ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని, అవి ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఉద్యోగాలు రాకపోవడం శోచనీయమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం సెంటిమెంటును వాడుకొని పబ్బం గడుపుతుందని, దానివల్ల యువతకు జరిగేది ఏమీ లేదన్నారు. యువత ఆత్మహత్యలకు లోను కాకూడదని, నియంత పాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు సముద్రాల అనిల్, మౌనిక, శివరాత్రి కరుణాకర్, అనంతగిరి దేవేందర్, రాచపూడి యువన్, యం. అశోక్, యం. సతీష్, లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు




ఆలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): ఎంగిలిపూల బతుకమ్మను పురస్కరించుకొని శనివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలు ప్రకృతిలోని పూలను తెచ్చి బతుకమ్మగా పేర్చి అందులో గౌరమ్మను ప్రతిష్టించి ఆడపడుచులంతా భక్తిశ్రద్ధలతో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

ఆటపాటలతో బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ శివుడు, రాముడు, సీతాదేవి అమ్మవార్ల గొప్పతనాన్ని పలుమందికి వివరించేలా ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. ఈరోజు నుండి తొమ్మిది రోజుల తర్వాత సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయి. తొమ్మిది రోజులు గౌరమ్మను వివిధ రకాల పూలతో పూజిస్తూ, విభిన్నమైన నైవేద్యాలు అర్పిస్తూ, ఆటపాటలు, కోలాటంతో మహిళలంతా కలిసి సంబరాలు చేసుకుంటారు. చివరి రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించి గౌరమ్మతో కూడిన బతుకమ్మలను చెరువులలో నిమగ్నం చేయడంతో వేడుకలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బక్క రాంప్రసాద్, బండ పద్మ పర్వతాలు, కోటగిరి జయమ్మ, వడ్ల నవ్య, శోభన్ బాబు, కోటగిరి పాండరి, వంగాల శ్రీశైలం, తదితరులున్నారు.

# కొక్కిరేణి శ్రీనుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కందాళ





పాలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): కూసుమంచి గ్రామ మాజీ వార్డ్ నెంబర్ కొక్కిరేణి శ్రీను శనివారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొక్కిరేణి సీతారాములు, యూత్ అధ్యక్షుడు తంగేళ్ళ బుచ్చిబాబు తదితరులు నివాళుల్పించారు.

కాంగ్రెస్ నాయకుల సంతాపం..

కూసుమంచి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు కొక్కిరేణి శ్రీను శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఈ వార్త తెలుసుకున్న మాజీ పార్లమెంటరీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ బెల్లంకొండ శరత్, మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి, బీరేల్లి శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, గుండా భూపాల్ రెడ్డి, చెన్ను వెంకటరమణ, బెల్లంకొండ కిరణ్, కొక్కిరేణి రామనాథం కనకం యాకూబ్, బుర్ర వెంకన్న, నాగిరెడ్డి, రంగయ్య, కందుల వెంకన్న, తదితరులు శ్రీను పార్దివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**- వనపర్తి నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి నాగనమోని చెన్నరాములు**



వనపర్తి టౌన్, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది ఏళ్లగా ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కేసీఆర్? నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని, వనపర్తి నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి నాగనమోని చెన్నరాములు విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా నోటిఫికేషన్లను విడుదల చేస్తూ నిరుద్యోగులను మభ్యపెడుతుందన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న కొన్ని నోటిఫికేషన్లు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. ఈ ప్రకటనలు ఆచరణకు నోచుకోవటం లేదని ధ్వజమెత్తారు. ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాల పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు వేస్తుందనే ఆశతో నిరుద్యోగులు గత తొమ్మిదేళ్లగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ హైదరాబాదులో కోచింగ్ లు తీసుకుంటున్నారని చెప్పారు. అరకొరగా నిర్వహించిన పరీక్షలకు సంబంధించి పేపర్లు లీకేజీ కావటంతో నిరుద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక అంశంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను ఎందుకు చేపట్టరని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) అధికారంలోకి రావటం ఖాయమన్నారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటికీ నోటిఫికేషన్లు వేసి పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్లగా నిరుద్యోగుల ఆశలను అడియాశలు చేసిందన్నారు.

# దేశంలో ఎక్కడలేని విధంగా ఆలేరులో ప్రజా దర్బార్

***- గట్టు తేజస్వి నిఖిల్***



తుర్కపల్లి, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజా దర్బారు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎక్కడ చెప్పుకోవాలో అర్థం కాక, ఎక్కడ చెప్పుకుంటే తమ సమస్య తీరుతుందో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ప్రజల సమస్యలను తీర్చడానికి ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని ఆయన అన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి నేడు రోడ్లను తెచ్చిన ఘనత గొంగిడి సునీత మహేందర్ రెడ్డిదేనని అన్నారు. మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో యువత చెడుదారులు పట్టకుండా క్రీడా పోటీలో నిర్వహిస్తూ యువతను ఉత్తేజపరిచిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తే ప్రత్యేక కోచింగ్ చింతలను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించారని తెలిపారు. వేలాది మంది యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సును ఇప్పించారని పేర్కొన్నారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేసిన ఘనత గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని తెలిపారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఆలేరును మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఉపసర్పంచ్ సీత రాజు యాదవ్, ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు, క్రాంతి, లక్షణ్ మండల సోషల్ మీడియా కన్వీనర్స్ జూకంటి శ్రీకాంత్, రాసాల ఐలేష్, మాదాపూర్ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎరుకల శ్రీకాంత్ రాజు, భాస్కర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్

**- కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఎంపిక**

**- పరిశీలించిన జిల్లా అధికారులు**




భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబాపరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల అనంతరం కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీని జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా తనిఖీ చేసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో పి.అమరేందర్, భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు అమలుకాని బయోమెట్రిక్



కరీంనగర్:కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయ పరిధిలో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, ఇతర సిబ్బంది హాజరు నమోదు పక్కాగా నమోదు చేయాల్సి ఉంటుంది. అన్ని శాఖల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేస్తుండగా.. కార్యాలయ ఉద్యోగులు, అధికారులు సైతం దీని ద్వారానే హాజరు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పని చేసే పారిశుద్ధ్యం, నీటి విభాగం, పట్టణ ప్రణాళిక కార్మికులకు మాత్రం హాజరు చేతితోనే వేస్తున్నారు. వీరికి ఆయా డివిజన్ల వారీగా రిజిస్టర్లు వినియోగిస్తున్నారు. బయోమెట్రిక్ యంత్రాలు కొనుగోలు చేయాలని గతంలోనే నగర మేయర్ వై.సునీల్‌రావు ఆదేశించగా టెండర్లు నిర్వహించారు. ఇప్పటికీ ఆ యంత్రాలు మాత్రం వినియోగంలోకి రాలేదు. నగరంలో పారిశుద్ధ్య విభాగంలో సుమారు 1,030 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరందరి హాజరు వేకువజామున, మధ్యాహ్నం తీసుకుంటున్నారు. ప్రస్తుతం జవాన్ల వారీగా ఈ హాజరు తీసుకుంటున్నారు. నాలుగైదు డివిజన్ల పరిధిలో పని చేసే కార్మికులు ఒకచోట వచ్చి సంతకాలు చేయాల్సి ఉంటుంది. గైర్హాజరు, హాజరు విషయంలో జవాన్ల పెత్తనంతో బల్దియాకు నష్టం కలిగేలా మారింది. రెండు రోజుల కంటే ఎక్కువ వాడినా, అనుమతి తీసుకొని సెలవులో వెళ్లిన కార్మికుల హాజరు వీరి చేతిలోనే ఉండటంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లుగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కార్మికుల వేతనాలు వచ్చిన వెంటనే జవాన్‌కు ఎంతో కొంత ముట్టజెప్పనిదే హాజరు పడదనే విమర్శలు కార్మికుల నుంచి వినిపిస్తోంది.

# విమలక్క కు శుభాకాంక్షలు తెలిపిన గడ్డం సిద్ధులు



ఆలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): ఆలేరు కు చెందిన అరుణోదయ సాంస్కృతికవిభాగం కన్వీనర్ విమలక్కకు సుద్దాల హనుమంతు జానకమ్మలజాతీయ పురస్కారంలభించిన సందర్భంగా కొలనుపాకకు చెందిన సామాజిక కార్యకర్తగడ్డం సిద్ధులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. జాతీయ అవార్డు అందుకోవడం ద్వారా ఆలేరు ప్రాంత ఖ్యాతిని చాటి చెప్పినందుకు విమలక్క కు సిద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే కందాళ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



పాలేరు, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగానే కోదాడ క్రాస్ రోడ్డు నందు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వాహనాన్ని సైతం పోలీసులు తనిఖీలు చేశారు. పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే కందాళ సహకరించగా వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

# వచ్చేది విద్యార్థుల రాజ్యమే...

**- హైవే మీద బీఎస్పీ ఆధ్వర్యంలో సడక్ బంద్**

**- బీఎస్పీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు**

**- నిరుద్యోగులను పొట్టన పెట్టుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం**

**- నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని**













నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): గ్రూప్ 2 అభ్యర్థి ప్రవళిక మరణించడంపై బహుజన్ సమాజ్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని తీవ్ర విషాదాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం హైదరాబాద్ విజయవాడ హైవేపై చిట్యాల బస్ స్టాప్ దగ్గరలో రోడ్డుపై బైఠాయించారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ చేసే ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1, గ్రూప్ 2 వరుస లీకేజీలు, వాయిదాలతో విరక్తి చెంది హైదరాబాద్ నడి హైదరాబాద్ నగరం నడిబొట్టున ప్రవళిక అనే నిరుద్యోగ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆమె మరణానికి సీఎం కేసీఆర్ టీఎస్పీఎస్సీ బోర్డ్ ఎకరమని మండిపడ్డారు. డీఎస్సీఅభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, బిఎస్పీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని టోల్గేట్ వద్ద సడక్ బంద్ నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఎన్నికల హడావిడిలో భాగంగా ఆరు నెలల ముందుగా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 మరియు డీఎస్సీ హడావిడిగా ప్రకటించడంతో ఎలాంటి నియమ నిబంధన లేకుండా ప్రకటించడంతో కొన్ని లక్షల మంది హైదరాబాద్ మరియు వివిధ జిల్లాలలో తెలంగాణ రాష్ట్ర మొత్తంలో వివిధ కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు ప్రిపేర్ అయ్యారు. ఈ అనాలోచితం నిర్ణయాల కారణంగా గ్రూప్ 1 పరీక్షను సరిగా నిర్ణయించ లేకపోవడం ఒకసారి రద్దీ కావడము మరియు సరియైన నిర్ణయాలు తీసుకోకుండా రెండోసారి కూడా రద్దు కావడం గ్రూప్–2 పరీక్ష వాయిదా పడడం గ్రూప్ 4 పరీక్ష నిర్వహించిన ఫలితాలు ఇవ్వకుండా మరియు టెట్ సంవత్సరానికి ఒకటి పెట్టుకుంటూ పోతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఇప్పటి వరకు కూడా ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కూడా కంప్లీట్ చేయకుండా హడావిడి ప్రకటించిన డీఎస్సీ వాయిదాలు వేసుకుంటూ పోవడం వలన నిన్న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ కు చెందినటువంటి మర్రి ప్రవళిక 23 సంవత్సరాల డీఎస్సీ అభ్యర్థిని చిక్కడిపల్లిలో అశోక్ నగర్ లోని బృందావన బాలికల హాస్టల్ లో ఉంటూ అన్ని పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయంలో డీఎస్సీ కూడా వాయిదా కావడంతో హాస్టల్లోనే ఉరివేసుకొని మరణించారు. దీనికి సంఘీభావంగా సడక్ బంద్ నిర్వహిస్తున్నామన్నారు. హైవేను దిగ్బంధం చేసిన బిఎస్పి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా ఇంచార్జి పంబల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ ప్రసాద్, జిల్లా నాయకులు వంటేపాక యాదగరి, గ్యార మారయ్య, పెరిక అభిలాష్, వినోద చారి, నియోజకవర్గం అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట ఉపాధ్యక్షులు గుని రాజు, నార్కట్ పల్లి మండల ఉపాధ్యక్షులు మేడి వాసుదేవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు రక్షించే వారోత్సవాలు

**- "నీరు పోసి మొక్కలను బతికించండి**

**- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించండి"**



నేరేడుచర్ల,అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీరు పోసి మొక్కను బ్రతికించండి–ఓటు వేసి సమాజాన్ని కాపాడండి ఈ కార్యక్రమానికి భాగంగా నేరేడుచర్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మొక్కలకు నీళ్లు పోసి వాటి సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వై వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఎన్. సైదులు, మేనేజర్ ఏ.అశోక్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి ప్రాణం.. మనుగడకు మూలం

అమ్రాబాద్:జీవజాలానికి, వనాలకు విడదీయరాని సంబంధం ఉంది. అలాంటి అడవులను ప్రజలు తమ స్వలాభం కోసం నాశనం చేస్తూ.. తమ ఉనికిని తామే ప్రశ్నార్థకం చేసుకొంటున్నారు. దీంతోపాటు సమస్తజీవరాశుల మనుగడనూ ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. పర్యావరణ సమతులాన్ని మంటగలుపుతున్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను వారసత్వంగా వారికి అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నానాటికి తగ్గిపోతున్న అడవులను కాపాడే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించింది. నల్లమల అటవీ ప్రాంతంలో సుమారు 2611 చదరపు కిలో మీటర్ల మేర విస్తరించిన అమ్రాబాద్ పులుల అభయారణ్యం జీవవైవిధ్యానికి నిలయంగా పేరుగాంచింది. ఇక్కడ అరుదైన రకాల వృక్ష, జంతు, పక్షి జాతులు, ఔషధంగా పనికి వచ్చే మూలికలున్నాయి. అయితే మానవాళి చర్యల వల్ల కొన్ని జాతుల జంతు వులు, వృక్షాలు, మొక్కలు అంతరించే దశకు చేరుకొంటున్నాయి. వాటిని సంరక్షించి, అభివృద్ధి పరచి భవిష్యత్తు తరాలకు అందించేం దుకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొంటోంది. పెద్దపులి, మూషిక జింకలు, రేచుకుక్కలు, రేగుల ఎలుగు (హనీ బడ్జర్), నీటి కుక్కల సంతతి మరింతగా పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొం టున్నారు.

# మంచికి మారుపేరుగా పూస బాలకిషన్

- ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులు
- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు
- పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- మడమ తిప్పని నాయకుడు బాల కిషన్ అని ప్రశంసా
- అపద అంటే... నేనున్నా అనే స్వభావం




భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పూస బాలకిషన్ మంచికి మారుపేరుగా ప్రఖ్యాతి గాంచిన పూస బాలకిషన్ 49వ జన్మదిన వేడుకలు అభిమానులు భోగారం లోని శ్రీ సాయిరామ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్రుడు, నా ఆత్మయుడు పూస బాలకిషన్ కు మీ తరుపునా, నా తరుపునా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూస బాలనర్సింహా








- బాలమణి గారు ఒక చురుకైన, గుండె ధైర్యం ఉన్న కుమారుడు ఉన్నందుకు వారికి గర్వకారణమని, తన అనుకుంటే ఎంత దూరమైన వెళ్లే చురుకు గుణం కిషన్ దని, మడమ తిప్పని నాయకుడని ప్రశంసించారు. అపద అంటే నేనున్నా అని ముందుకు వచ్చి సేవా చేసే గుణవంతుడు అని కొనియాడారు. ఈ జన్మదిన వేడుకలకు నియెాజకవర్గ నలుమూలల నుండి అభిమానులు, కార్యకర్తలు హాజరైనారు. అనంతరం బాలకిషన్ మాట్లాడుతూ తన పుట్టిన రోజు కార్యక్రమానికి వచ్చిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అభిమాను లందరికీ దన్యవాదాలు తెలుపుతూ ఎన్నికలకి 45 రోజుల మాత్రమే సమయం ఉన్నదని నా అభిమాన నాయకుడు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరి చెయ్యి గుర్తు పై పోటీ చేయడం జరుగుతుందని, కార్యకర్తలు అందరూ చేయి గుర్తను ప్రతి ఇంటికి తీసుకేల్లాలి అని, Nదేశంలోను రాష్ట్రంలోను, కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తుందని, స్వేచ్ఛ ఉండాలి అంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాద్యమని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కావాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని, ఈ నియెజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ జెండాను ఏగురవేద్దాం అన్ని నిర్ణయించుకున్నారు. ఈ నెల 16తేది నుండి ప్రతి గ్రామంలో ఇంటింటికి ప్రచారం మెదలుపెడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, రామన్నపేట పట్టణ అధ్యక్షులు మిర్యాల మల్లేష్, మహిళ విభాగం అధ్యక్షురాలు మేడి శోభారాణి, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి, రామన్నపేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, నాయకులు పూస బాలనర్సింహా, అక్రమ్, సాల్వేరు లింగం, గుండాల నర్సింహా, జెల్లా వెంకటేశం, సింగనబోయిన జంగయ్య, అయ్యడపు నర్సిరెడ్డి, కేస కిరణ్, వివిధ గ్రామాల సర్పంచులు, యంపిటిసిలు, నియోజకవర్గం నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## అన్నా క్యాంటీన్ భవనం నిరుపయోగం



దర్శి : దర్శి పట్టణంలో లక్షలాది రూపాయల వ్యయంతో ని ర్మాణం చేపట్టిన అన్నా క్యాంటీన్ భవనం మధ్యలోనే నిలిచిపోయింది. చిల్లచెట్లు పెరగడంతో భవనం అస్తవ్యస్తంగా మారింది. మెటీరియల్ చెడిపోతోంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలకు రూ.5కు భోజనం అంది ంచేలక్ష్యంతో అన్నా క్యాంటీన్ భవనం నిర్మాణం చేపట్టారు. అప్పటి మంత్రి శిద్దా రాఘవరావు 2019 ఫిబ్రవరిలో భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.38 లక్షలు కేటాయిం చారు. శ్లాబు లెవల్‌కు పూర్తయ్యేసరికి 2019 అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఆ తర్వాత అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం గూర్చి పట్టించుకున్న నాథు డే లేడు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం అందించే పథ కం ఎత్తివేయడంతో ఇ క్కడ భవన నిర్మాణాన్ని వదిలేశారు. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధ నం వృథా అయింది. ఆ భవనాన్ని పూర్తిచేసి ప్రజావస రాలకు వినియో గించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వర్ణాల చెరువు ఆక్రమణల దరువు

నెల్లూరు: జిల్లాలోనే స్వర్ణాల చెరువు ప్రసిద్ధి గాంచింది. దాదాపు 3,500 ఎకరాల విస్తీర్ణం, 0.70 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. 12 వేల ఎకరాలకు సాగునీరు, నెల్లూరు నగరానికి తాగునీరు అందిస్తోంది. ఇలాంటి కీలక నీటివనరుపై కొందరు అధికార పార్టీ నాయకుల కన్ను పడింది. కొన్నేళ్ల నుంచి ఆక్రమిస్తున్నారు. వందల ఎకరాలను పూడ్చి నిర్మాణాలు చేపడుతున్నారు. దాంతో దాని రూపురేఖలే మారిపోతున్నాయి. కొండ్లపూడి ప్రాంతంలో కొందరు పొలాలుగా మార్చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చెరువు కనుమరుగయ్యే ప్రమాదముంది. ఫలితం గా సాగునీటి ఇబ్బందులతో పాటు నగరవాసులకు తాగునీటి ఎద్దడి నెలకొనే ముప్పు పొంచి ఉంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రస్తుతం సర్ణాల చెరువును యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు.

## రికార్డు స్థాయిలో విద్యుత్తు వెలుగులు



అమరావతి: నాగార్జునసాగర్ కుడిగట్టుపై ఉన్న జల విద్యుత్ కేంద్రం ఈ ఏడాది (మార్చి 1 నాటికి) రికార్డు స్థాయిలో 283.513 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేసి కొత్త మైలురాయిని చేరుకుంది. కుడిగట్టు విద్యుత్తు కేంద్రం స్థాపించి ఫిబ్రవరి 25 నాటికి 40 ఏళ్లు పూర్తయిన వేళ ఈ రికార్డు సాధించడం విశేషం. గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రతి నెలా విద్యుత్తు ఉత్పత్తి జరగడంతో ఈ ఘనత సాధించారు. నాగార్జునసాగర్ జలాశయంలో 530 అడుగులపైన నీటి నిల్వలున్నప్పుడు సాగర్ కుడికాలువ కింద అవసరాలకు కుడిగట్టు విద్యుత్తు కేంద్రం నుంచి తీసుకుంటున్నారు. విద్యుత్తు కేంద్రం నుంచి 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే వెసులుబాటు ఉంది. అయితే కుడికాలువ సామర్థ్యం 11 వేల క్యూసెక్కులే కావడంతో ఆ మేరకే నీటిని వదులుతున్నారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు సాగర్ కుడికాలువ కింద తాగు, సాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేసే క్రమంలో డ్యామ్‌లో 530 అడుగులపైన నిల్వలు ఉండటంతో పవర్‌హౌస్ ద్వారా నీటిని వాడుకున్నారు. దీంతో వేసవిలో (ఏప్రిల్, మే నెలల్లో)నూ కొంతమేర విద్యుత్తు ఉత్పత్తి చేశారు. జూన్ నుంచి నదికి వరద నీరు రావడంతో కాలువకు నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తుండటంతో విద్యుత్తు ఉత్పత్తి కొనసాగుతోంది. నాగార్జునసాగర్ కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 1983 ఫిబ్రవరి 25న ఉత్పత్తి మొదలైంది. గత నెల 25 నాటికి 40 ఏళ్లు పూర్తయింది. ప్రారంభించినప్పటి నుంచి ఈ మార్చి వరకు మొత్తం 6,032.533 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేశారు. 2006-07లో అత్యధికంగా 283.512 మిలియన్ యూనిట్ల ఉత్పత్తితో ఈ కేంద్రం రికార్డు సృష్టించింది. దాన్ని అధిగమిస్తూ ఈ నెల 1న 283.513 మిలియన్ యూనిట్ల మైలురాయిని చేరుకుంది. కుడి కాలువకు నీటివిడుదల కొనసాగుతున్నందున ఇంకా ఉత్పత్తి జరుగుతోంది. నిరంతర పర్యవేక్షణ, విద్యుదుత్పత్తికి అంతరాయం కలగకుండా కాలువ అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయడంతో రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధ్యమైందని జెన్‌కో ఇంజినీర్లు తెలిపారు.

## కాలువ కప్పేసి..స్థలాలుగా మార్చేసి..?

కాశీబుగ్గ:పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని పురుషోత్తపురం రెవెన్యూ పరిధి వరద నీటి కాలువ అక్రమణదారుల పాలవుతోంది. కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలు తయారు చేసి తాజాగా రూ.1.50 కోట్ల విలువ చేసే కాలువను ఆక్రమించుకుని ఇంటి స్థలాలుగా మార్చేసి ఏకంగా విక్రయాలకు తెరతీశారు. సూదికొండ, నెమలికొండల నుంచి వచ్చే వరద నీరు ఈ కాలువ గుండా దిగువ భాగానికి వెళ్లాల్సి ఉంది. అందుకు సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలోని ఈ కాలువ ఎర్ర చెరువు వరకు ఉండేది. గతంలో నాలుగు ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైంది. మిగిలిన సుమారు ఎకరానూ తాజాగా ఇంటి స్థలాలుగా మార్చేసి కొందరు అమ్మేస్తున్నారు. ఈ కాలువ భాగంలో 2001లో పలువురికి అప్పటి రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేశారు.

కాగా మిగిలిన భాగానికి కొంతమంది డీ పట్టాలు సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని 2012-2013లో అప్పటి తహసీల్దారు పార్వతీశం పోలీస్ కేసులు సైతం పెట్టారు. తదనంతర కాలంలో అధికారులు దాన్ని పట్టించుకోక పోవడంతో అక్రమార్కులు మరోసారి విక్రయాలకు పాల్పడుతున్నారు. వంద గజాల చొప్పున ఇంటి స్థలాలుగా మార్చి ఒక్కోటి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నారు. గతంలో ఇంటి స్థలాలకు పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రస్తుతం కనిపించకుండా పోవడం కూడా వీరికి కలిసొ చ్చింది. ఇప్పటికే 20 సెంట్లకుపైగా విక్రయించేసి



నట్టు తెలుస్తోంది. కాలువలో చేపడుతున్న అక్రమ విక్రయాలకు పక్కనున్న జిరాయితీ సర్వే నంబర్‌తో రిజిస్ట్రేషన్లు కూడా చేయించేస్తున్నారు. ఈ ప్రాంతంలో వంద గజాల జిరాయితీ స్థలం రూ.10 లక్షలు వరకు ధర ఉంది. కాలువ ప్రాంత స్థలం కావడంతో అందులో సగానికి అంటే రూ.5 లక్షలకు విక్రయిస్తున్నారు. కాలువ ప్రాంతంలో ఇటీవల విక్రయాలు జరుగుతున్నట్లు మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఇటువంటి స్థలాలను ఎవరూ కొనుగోలు చేయవద్దు. కొంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

## పల్లెల్ని ముంచెత్తుతున్న గుట్కా

మార్కాపురం : జిల్లాలోని మారుమూల పల్లెల్నీ గుట్కా ముంచెత్తుతోంది. న్యాయస్థానం ఉత్తర్వులున్నాయంటూ పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత కొంతకాలంగా ఉదాసీనంగా ఉండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. బడ్డీ మొదలు సరకుల దుకాణం వరకు అన్నిచోట్లా అమ్మకాలు సాగుతున్నాయి. ప్రతి నెలా రూ. 10 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికార యంత్రాంగం గుట్కా కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి రూ.కోట్ల విలువ చేసే గుట్కా, పాన్ మసాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఇటు పోలీసులు, అటు ఆహార తనిఖీ అధికారులు పట్టించు కోకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట .. పాడింది పాటగా మారింది. జిల్లాకు అధిక శాతం బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి గుట్కా వస్తోంది. ఇతర సరకుల మాటున వీటిని తీసుకొస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమవుతోంది. అయితే ఆహార భద్రత అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో పశ్చిమ ప్రాంతంలో అక్రమార్కులు పెద్దఎత్తున విక్రయాలు చేపడుతూ రూ. కోట్లు సంపాదిస్తున్నారు. తమకున్న పరిచయాలతో పోలీసు, సెబ్ అధికారులను దారిలోకి తెచ్చుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నారు. దీంతో సరకు నిల్వ కేంద్రాల వైపు యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. పశ్చిమ ప్రకాశంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఓ అధికారి కనుసన్నల్లో మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఈ అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తోంది.రూ.లక్షల విలువ చేసే సరకును నియోజక వర్గ కేం



ద్రాల్లో నిల్వ చేసి అక్కడి నుంచి మారుమూల గ్రామాలకు చేరవేస్తున్నారు. తరలించే ముందు సంబంధిత శాఖ అధికారులకు ముందస్తు సమాచారం కూడాఉంటోందన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారి ఆశీస్సులతో ఈ వ్యాపారం సాఫీగా సాగుతున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కనిగిరి, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు ప్రధాన కేంద్రాలుగా విలువైన సరకు చేతులు మారుతోంది. మార్కాపురం డివిజన్ కేంద్రంగా సరకు సరఫరా చేసే ఓ వ్యాపారిపై గతంలో పోలీసులు సస్పెక్ట్ షీట్ తెరిచారు. ప్రస్తుతం దాన్ని తొలగింపజేసుకునేందుకు అధికారుల అండతో పావులు కదుపుతున్నాడు. గుట్కా విచ్చలవిడి వినియోగంతో పశ్చిమ ప్రాంతంలో క్షయ, క్యాన్సర్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీనికితోడు ఇటీవల శ్వాసకోస సంబంధిత సమస్యలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

రైల్వేకోడూరు: అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పోలీసునిర్బంధం, అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా అంగన్వాడీలకు జీతాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేర్చలే దన్నారు. తమ సమస్యలు చెప్పు కోవడా నికి విజయ వాడలో మహా ధర్నాకు పిలుపు నిచ్చిన నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారన్నారు. ఈ విధానాలను విడనాడకపోతే వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్ప దన్నారు. జీవో1ని రద్దు చేయాలన్నారు. సు ప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. టీఏ, డీఏలు చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వా లన్నారు. జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రతి నెలా జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం




లేదన్నారు. వేతనా లు పెంచాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసి న సీఐటీయూ నాయకులను తక్షణం విడుదల చేయాలని కోరారు. అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షురాలు డి. వనజ కుమారి, ఈ. శిరీషా, జై. కుమారి, లక్ష్మీనరస మ్మ, శ్రీవాణి, స్వర్ణ, శశికళ, రెడ్డమ్మ, దుర్గా, కళ, మణెమ్మ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలోనే ధ్వంసమవుతున్న మినీ ట్యాంక్‌బండ్?

పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణ వాసులకు ఆహ్లాదం పంచాలన్న లక్ష్యంతో నిర్మించిన మినీ ట్యాంకుబండ్ నిర్వహణలో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఎనిమిదేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయలో భాగంగా జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మ-గుండమ్మ చెరువు కట్టలను మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.7 కోట్ల అంచనాతో విడతల వారీగా నిధులు విడుదల చేసింది. అయిదేళ్ల కిందట పనులు ప్రారంభం కాగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు పూర్తయిన నిర్మాణాలను సంరక్షించడంలో పురపాలిక విఫలమైంది. కట్టపై నుంచి ద్విచక్రవాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ఇటీవల చందపల్లి వైపు బారికేడ్లు ఏర్పాటు చేసినా పశువుల సంచారం ఆగడం లేదు. ఆకతాయిల చేష్టలతో కట్టపై పలు చోట్ల రేయిలింగ్ దెబ్బతింది. చెరువు లోపలి వైపు రాయితో చేసిన రివిట్‌మెంట్ పనుల్లో నాణ్యత కొరవడి రాళ్ల మధ్య పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. 1.75 కిలోమీటర్ల పొడవైన కట్టపై తారు రోడ్డు నిర్మించిన అధికారులు నడక మార్గానికి మట్టితో దారి ఏర్పాటు చేయలేదు.

కట్టపై విద్యుద్దీపాల బిగింపునకు ఇటీవలే పనులు మొదలయ్యాయి. నాసిరకం పనులతో పలు చోట్ల సీసీ నిర్మాణాలు దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా పురపాలిక అధికారులు స్పందించి ట్యాంకుబండ్ నిర్వహణపై దృష్టి సారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## ఇసుక తవ్వకాలను అడ్డుకున్న రైతులు!

కలికిరి: బాహుదా నదిలో విచ్చలవిడిగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై ఆగ్రహించిన పరిసర గ్రామాల రైతులు ఇసుక రవాణా వాహనాలను మేడికుర్తి సమీపంలో అడ్డుకున్నారు. దీంతో రైతులు, ఇసుక వాహనదారుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి సిబ్బందితో బాహుదా నది వద్దకు చేరుకున్నారు. ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకపోవడం, అసలు తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో ఇసుక రీచ్‌కు గుర్తింపు లేదని తేలడంతో టిప్పర్లు, ట్రాక్టర్లు తీసుకుని వాహనదారులు అక్కడి నుంచి జారుకున్నారు. చివరికి రైతుల అభ్యర్థనతో ఇసుక వాహనాలు నదిలోకి రాకుండా ఎస్‌ఐ లోకేష్ రెడ్డి దగ్గరుండి ఎక్స్‌కవేటర్‌తో కాలువ తవ్వించారు.నదిలోనే తవ్వకాలు జరిపి నిల్వ ఉంచిన దాదాపు 5 వేల టన్నుల భారీ ఇసుక డంప్‌ను రైతుల ఒత్తిడితో వీఆర్వో శంకరయ్య స్వాధీనం చేసుకున్నారు. బాహుదా నదిలో మేడికుర్తి వద్ద గతంలో ఇసుక రీచ్‌ను అధికారులు గుర్తించారు. కొద్ది కాలం అధికారికంగా తవ్వకాలు కూడా జరిగాయి. అయితే రైతులు ఫిర్యాదు చేయడంతో అప్పటి సబ్ కలెక్టరు చేకూరి కీర్తి రీచ్ పరిసరాలను పరిశీలించారు.నది



మీద నిర్మించిన ఆర్అండ్‌బీ బ్రిడ్జికి అటు ఇటు 500 మీటర్లు ఇసుక తవ్వకాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేగాకుండా మరోవైపు నమాజు కట్ట వద్ద బాహుదా నది మీద గతంలో చెక్‌డ్యాం నిర్మించారు. చెక్‌డ్యాంకు అటు ఇటుగా 500 మీటర్ల వరకూ ఇసుక తవ్వకాలు జరపకూడదంటూ నీటిపారుదల శాఖ అధికారులు నిషేధం విధించారు. వివిధ రకాల నిషేధాజ్ఞల కారణంగా మేడికుర్తి రీచ్‌లో గత రెండేళ్ల నుంచి ఇసుక తవ్వకాలు ఆగిపోయాయి.

# రహదారి విస్తరణకు కొలతలు



వేములవాడ: ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడలోని రాజన్న ఆలయం ముందు ప్రధాన రహదారి విస్తరణ పనులకు మోక్షం లభించనున్నది. దశాబ్దాలుగా పట్టణంలోని రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు. అధికారులు ఈసారి కొలతలు వేస్తుండటంతో పనులు ముందుకు సాగే అవకాశం ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. గత నాలుగు రోజులుగా టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ), రెవెన్యూ, ఆర్అండ్‌బీ, మున్సిపల్ సర్వే అధికారులు రాజన్న ఆలయం ముందు రోడ్డులో విస్తరణ పనుల్లో భాగంగా కొలతలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే వేములవాడ చుట్టూ బైపాస్ రహదారుల విస్తరణ జరిగినప్పటికీ రాజన్న ఆలయం ముందు విస్తరించలేదు. దీంతో రాజన్న ఆలయానికి రోజూ వచ్చే భక్తులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలతో నిత్యం వీధులు రద్దీగా ఉ ంటున్నాయి. ఏదేని పర్వదినాల్లో స్వామివారి దర్శనానికి రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు, వాహనాలు పోటెత్తడంతో రోడ్లన్నీ పద్మవ్యూహాన్ని తలపిస్తుంటాయి. ఇంత రద్దీగా ఉండే వేములవాడ పట్టణంలోని రహదారుల విస్తరణ దశాబ్దాలుగా ప్రతిపాదనలకే పరిమితమైంది. దీంతో భక్తులతోపాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆలయం ముందు రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనకు కూడా దశాబ్దాలుగా మోక్షం లభించడం లేదు. మొదటి విడతలో మూలవాగు వంతెన నుంచి రాజన్న ఆలయం వరకు 80 అడుగులతో విస్తరించేందుకు అధికారులు కొలతలు వేస్తున్నారు. వంతెన నుంచి ఆలయం వరకు 252 ఇళ్లు విస్తరణలో కోల్పోతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి రోజూ వచ్చే వేలాది మంది భక్తులు, స్థానికులు ఇరుకు రహదారితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని విస్తరిస్తే ఇబ్బందులు పూర్తిగా తొలగనున్నాయి. ఆలయం ముందు రోడ్డు విస్తరణతోనే సమస్యకు పరిష్కారం లభించనుంది. గతంలో ఈ మార్గంలో సర్వే చేసి ఇళ్లకు, దుకాణాలకు అధికారులు మార్కింగ్ చేశారు. అయినప్పటికీ పనులు ముందుకు సాగలేదు. రహదారి ఇరుకుగా ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, వారి వాహనాలతో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వేయికి పైగా వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. మరో పది వేల మందికి పైగా భక్తులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఆది, సోమవారాలతో పాటు ఏదేని ఉత్సవాల సందర్భంగా ఈ మార్గంలో వెళ్లాలంటే పద్మవ్యూహాన్ని తలపిస్తుంటుంది. వేములవాడ చుట్టూ బైపాస్ రోడ్ల వెడల్పు పనులు పూర్తయినప్పటికీ గుడి ముందు మాత్రం చేపట్టలేదు. ప్రస్తుతం కొలతలు వేయడంతో ఈసారి రహదారి విస్తరణ పూర్తవుతుందనే ఆశతో భక్తులు, స్థానికులు ఎదురుచూస్తోన్నారు.

# ప్రధాన మార్గం.. ప్రయాణ నరకం?



పెద్దపల్లి :మంథని–కాటారం ప్రధాన రహదారిపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. అంతర్ రాష్ట్ర మార్గమైన ఈ రహదారి మరమ్మతు ప్రతిపాదనలకే పరిమితమైంది. పలు చోట్ల మలుపులు ప్రమాదకరంగా మారాయి. పాడయిన కల్వర్టులు, వంతెనలతో తరచూ వాహనాలు అదుపు తప్పుతున్నాయి. భట్టుపల్లి నుంచి అడవిసోమన్‌పల్లి వరకు అడుగడుగునా గుంతలే కనిపిస్తున్నాయి. భారీ సంఖ్యలో ఇసుక వాహనాల రాకపోకలతో రహదారి ధ్వంసమవుతోంది. రెండు జిల్లాలను అనుసంధానించే అడవిసోమన్‌పల్లి మానేరు వంతెన శిథిలావస్థకు చేరింది. గుంతల రహదారిపై ప్రయాణం ప్రాణ గండంగా మారింది. మంథని నుంచి అడవిసోమన్‌పల్లి వరకు సుమారు 16 కిలోమీటర్ల దూరంలో 3 వంతెనలు, 16 కల్వర్టులున్నాయి. వెక్లాస్‌పూర్ గాడుదుల గండి గుట్ట, బిట్టుపల్లి సమీపంలోని మరో ఘాట్ రోడ్డు అధ్వానంగా మారింది. ఆరెంద, అడవిసోమన్‌పల్లి సమీపంలోని మలుపుల వద్ద ప్రమాదాలు జరుగు తున్నాయి. ఘాటు రోడ్డు కావడంతో వేగంగా వచ్చి న వాహనాలు బోల్తా పడుతున్నాయి. కల్వర్టులు, మలుపుల వద్ద రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లోనూ కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలకు వెళ్లడానికి అనువుగా ఉండే రహదారిపై అడవిసోమన్‌పల్లి–పీవీనగర్ మానేరు వంతెన శిథిలావస్థకు చేరింది. అప్పట్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని నిర్మించారు. పిల్లర్ల మధ్య స్ప్రింగ్ సిస్టమ్ అమర్చారు. 1971లో నిర్మించిన వంతెనకు శాశ్వత మరమ్మతు కరవైంది. పిల్లర్ల మధ్యలోని ఇనుప చువ్వలు పైకి లేచి పెద్ద గోతులను తలపిస్తున్నాయి. రెండు వైపులా ఉన్న రెయిలింగ్ కూడా విరిగిపోతోంది. రెండు వరుసల రహదారిపై సామర్థ్యానికి మించిన భారంతో ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలతో రద్దీ పెరిగింది. గుంతలతో ద్విచక్రవాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. ఆరెంద మలుపు, నాగేపల్లి, అడవిసోమన్‌పల్లి సమీప ప్రాంతాల్లో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. గోదావరిఖని నుంచి మంథని మార్గంలో మల్లేపల్లి సమీపంలో రహదారి అధ్వానంగా మారింది. రామగిరి మండలం కల్వచర్ల, బేగంపేట మధ్యలో నిధుల లేమితో పనులు చేయడం లేదు. మంథని మండలం వెక్లాస్‌పూర్ గాడుదుల గండి ప్రాంతంలో ఆర్టీసీ, కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృత్యువాత పడగా ఆరుగురు గాయపడ్డారు. భట్టుపల్లి సమీపంలోని గుట్ట వద్ద అదుపు తప్పిన వేగంతో కారు బస్సును ఢీకొనడంతో కారు డ్రైవర్ మృతి చెందగా, 12 మందికి గాయాలయ్యాయి. ఈ ఏడాది జనవరి 9న అడవిసోమన్‌పల్లి వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో 16 మందికి గాయాలయ్యాయి. మార్చి 17న భట్టుపల్లి వద్ద ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో మహిళ మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. మంథని– కాటారం మార్గంలో జిల్లా పరిధిలో రహదారి ధ్వంసమైంది. మరమ్మతు కోసం ఏడాది కిందట రూ.50 కోట్లతో ప్రతిపాదించాం. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాం. నిధులు విడుదలయితేనే పనులు మొదలవుతాయి.

# మన కంపెనీలకు..సైబర్ దాడులను తట్టుకునే సత్తా తక్కువే



జైపూర్: సైబర్‌దాడులను తట్టుకునే విషయంలో ఇండియా కంపెనీలు చాలా బలహీనంగా ఉన్నాయని తాజా స్టడీ ద్వారా వెల్లడయింది. ఇండియాలో 24 శాతం సంస్థల దగ్గర మాత్రమే ఆధునిక సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేం దుకు అవసరమైన టెక్నాలజీలు, సాఫ్ట్‌వేర్లు ఉన్నాయని సిస్కో తాజా రిపోర్టు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇండియా అంతటా రాబోయే మూడేళ్లలో ఐదు లక్షల మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులకు శిక్షణ ఇస్తామని ప్రకటించింది. గ్లోబల్ బిజినెస్ సెక్యూరిటీ లీడర్‌లు తగిన చర్యలు తీసుకోకపోతే సైబర్‌సెక్యూరిటీ దెబ్బతింటుందని సిస్కో సైబర్ సెక్యూరిటీ రెడీనెస్ ఇండెక్స్ స్పష్టం చేసింది. ఇందులోని వివరాల ప్రకారం.. సైబర్ దాడులను ఎదుర్కోవడానికి రెడీ కావడంచాలా ముఖ్యం. స్టడీలో పాల్గొన్నవారిలో 90 శాతం మంది రెస్పాండెంట్లు వచ్చే 12 నుంచి 24 నెలల్లో తమ వ్యాపారానికి సైబర్ సెక్యూరిటీ దాడులు ఎదురవుతాయని భయపడుతున్నారు. సైబర్ సెక్యూరిటీ రెడీనెస్ విషయంలో ప్రపంచ సగటుతో పోలిస్తే ఇండియా 15 శాతానికిపైగా మెరుగైన పనితీరు కనబరిచింది. ఈ సర్వే ద్వారా 27 మార్కెట్లలోని 6,700 మంది ప్రైవేట్ రంగ సైబర్ సెక్యూరిటీ లీడర్ల అభిప్రాయాలను తీసుకున్నారు. ఇండియాలోని సంస్థలు గ్లోబల్ యావరేజ్ కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, వీటికి రిస్క్‌లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే 80 శాతం మంది రెస్పాండెంట్లు తమ కంప్యూటర్లపై గత 12 నెలల్లో సైబర్ సెక్యూరిటీ దాడి జరిగిందని చెప్పారు. దీని వలన తమకు కనీసం 500,000 డాలర్లు ఖర్చయిందని 53 శాతం మంది తెలిపారు. రెస్పాండెంట్లలో 95 శాతం మంది తమ భద్రతా బడ్జెట్‌లను రాబోయే 12 నెలల్లో కనీసం 10 శాతం పెంచాలని భావిస్తున్నారు.

# పన్ను బకాయిలపై రవాణా శాఖ దృష్టి



మహబూబ్‌నగర్ : పన్ను చెల్లించని వాహనాలను పట్టుకుని కేసు నమో దు చేస్తున్న మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ సంగెం నరేశ్ వాహనాల నుంచి పన్నుల రూపేణా రావాల్సిన ఆదాయంపై రవాణా శాఖ దృష్టి సారించింది. ఇందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. జిల్లాలో ట్యాక్సీ నంబరు ప్లేటు కలిగిన వాహనాల పన్నులు జిల్లాలో రూ.కోట్లల్లో పేరుకుపోయాయి. రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లకుండా వాహనదారులు ఆన్‌లైన్ కేంద్రాల్లోనూ చెల్లించే వెసులుబాటు ఉంది. గడవు ముగిసినా త్రైమాసిక పన్ను చెల్లించకపోవటంతో అధికారులు వాహనాలపై నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తున్నారు. కేసులు నమోదైతే పన్నుపై 200 శాతం అదనంగా జరిమానా విధిస్తున్నారు. ట్యాక్సీ ప్లేట్ వాహనాలు 6,166 : జిల్లావ్యాప్తంగా 6,166 వాహనాలకు సంబంధించి రూ.6.45కోట్లకు పైగా పన్ను బకాయిలు ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు గుర్తించారు. మార్చి 31లోగా ఈ మొత్తాన్ని రాబట్టేలా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఫిబ్రవరి నుంచి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో జిల్లా రవాణా శాఖ అధికారులు 1,603 వాహనాల నుంచి రూ. 1.71 కోట్ల పన్ను రాబట్టగలిగారు. అధికారులు తనిఖీల్లో 225 వాహనాలను పట్టుకుని రూ. 70.01 లక్షలు వసూలు చేశారు. వాహనదారులు సొంతంగా ఆర్టీవో కార్యాలయం, ఈసేవా, మీసేవా కేంద్రాలకు వెళ్లి రూ.కోటి చెల్లించారు. ఇంకా రూ.4.74 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ మార్చి 31 వరకు వసూలు చేసేందుకు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. జిల్లాలోని మూడు పురపాలికలు, 441 పంచాయతీల వాహనాల పన్నులే రవాణా శాఖకు రూ.2కోట్లకు పైగా బకాయి ఉన్నట్లు అధికారులు లెక్క కట్టారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి కొన్నేళ్లుగా పన్నులు చెల్లించక రవాణా శాఖ ఆదాయానికి గండి పడుతోంది. పురపాలికలు, పంచాయతీలు పన్ను చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. రవాణా శాఖకు త్రైమాసిక వాణిజ్య పన్ను బకాయిలున్న ప్రభుత్వ, ప్రైవేటు అన్ని వాహనాలకు ఇదివరకే నోటీసులు జారీ చేశాం. నేరుగా వచ్చి చెల్లిస్తే జరిమానా అంత పడదు. కేసులు నమోదు చేస్తే 200 శాతం అదనంగా చెల్లించాలి. ముఖ్యంగా పురపాలికలు, పంచాయతీల నుంచి పన్ను బకాయిలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పాత వాహనాలు తక్కు కింద అమ్మినా, ఫైనాన్సు వాళ్లు తీసుకెళ్లినా రవాణా శాఖకు సమాచారం ఇవ్వాలి.

# జాడలేని గ్రావిటీ కెనాల్



జగిత్యాల:జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఏటా సాగునీరందక పొలాలు ఎండిపోతున్నాయి. రైతుల విజ్ఞప్తి మేరకు పోతారం రిజర్వాయర్‌ను అనుసంధానం చేస్తూ జేఎన్టీయూ కాలేజీ వరకు 7.5 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ నిర్మాణం కోసం గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జేఎన్టీయూ సమీపంలోని అల్లం కుంట చెరువులోకి నీరు వెళ్లేలా ఆఫీసర్లు డిజైన్ చేశారు. భూసేకరణ కూడా పూర్తయ్యింది. దీని ద్వారా పోతారం, తిర్మలాపూర్, హిమ్మత్ రావుపేట, శనివారంపేట, రాంసాగర్, డబ్బు తిమ్మయ్యపల్లి, పూడూర్, నాచుపల్లి గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. అయితే కెనాల్ పనులు ముందుకు సాగడంలేదు. ప్రభుత్వ హామీ నెరవేరడంలేదు. 2019 సెప్టెంబర్ 13న మొదటి విడత పల్లె ప్రగతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేటకు వచ్చిన మినిస్టర్లు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కాన్వాయ్ ని స్థానిక రైతులు అడ్డుకున్నారు. గ్రావిటీ కెనాల్ ఎప్పుడు నిర్మిస్తారని నిలదీశారు. స్పందించిన మంత్రులు మూడు నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అయినా ఇంతవరకు పూర్తికాలేదు. కానీ... కాన్వాయ్ ని అడ్డుకున్న రైతుల మీద కేసులు నమోదయ్యాయి. ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రావిటీ కెనాల్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి. ఎన్నో ఏండ్ల నుంచి కెనాల్ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాం. కానీ.. పనులు ప్రారంభం కావడం లేదు. నీళ్లు లేక ఏటా ఆయకట్టు ఎండిపోతోంది. ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలి. ఏటా పొలాలు ఎండిపోవడంతో గ్రావిటీ కెనాల్ నిర్మించాలని కోరాం. మినిస్టర్ కొప్పుల, ఎర్రబెల్లి కాన్వాయ్ అడ్డుకోవడంతో మూడు నెలల్లో చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికి తట్టెడు మట్టి తీయలేదు. కానీ పోలీసులు పెట్టిన కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం.

# పంచాయతీ భవనాలకు స్థలాల కొరత




నారాయణపేట: జిల్లాలో పలు గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక పాలకులు అవస్థలు పడుతున్నారు. పాలకవర్గ సమావేశాలు నిర్వహించుకోవడానికి కూడా స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త పంచాయతీలు అద్దె గదుల్లో, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లలో కొనసాగిస్తున్నారు. పాత పంచాయతీల్లో పలు చోట్ల ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరాయి. సొంత భవనాలు సమకూర్చాలని ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరు చేసినా గ్రామాల్లో నిర్మాణాలకు స్థలాలు దొరకడం లేదు. దీంతో అయిదారు గ్రామాల్లో మినహా మరెక్కడా సొంత భవన నిర్మాణ పనులు ఒక్కడుగు కూడా ముందుకు పడలేదు. ఒక్కో భవనానికి రూ.20 లక్షలు.. : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం నిధులు ఒక్కోదానికి రూ.20 లక్షలు చొప్పున కేటాయిస్తూ మూడు నెలల కిందట ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఒక్క గ్రామంలో కూడా పనులు ప్రారంభం కాలేదు. సరైన స్థలాలు దొరకడం లేదని సర్పంచులు పేర్కొంటున్నారు. జిల్లాలో 191 పాత పంచాయతీలు ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కిందట 500 జనాభా ఉన్న మజరా గ్రామాలు, గిరిజన తండాలను కూడా పంచాయతీలుగా ప్రకటించడంతో నారాయణపేట జిల్లాలో 89 కొత్త పంచాయతీలు ఏర్పాటు అయ్యాయి. దీంతో మొత్తం పంచాయతీల సంఖ్య 280కి చేరింది. వాటిలో సొంత భవనాలు కలిగి ఉన్నవి కేవలం 179 మాత్రమే. వాటిలో కూడా పాత భవనాలు శిథిలావస్థకు చేరినవి 36 ఉన్నాయి. 45 గ్రామాల్లో కార్యాలయాలను ఇరుగైన అద్దె ఇళ్లల్లో, 56 గ్రామాల్లో పాఠశాల గదులు, కమ్యూనిటీ హాళ్లలో పంచాయతీ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. పాత భవనాలు శిథిలావస్థకు చేరి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాలకవర్గాలు మొరపెట్టుకోవడంతో ప్రభుత్వం మొత్తం పంచాయతీలకు సొంత భవనాలు అవసరమో నివేదిక కోరగా.. మొత్తం 137 గ్రామాల వివరాలను జిల్లా అధికారులు నివేదించారు.

# వాగుల్లో వృథాగా పోతున్న నీటికి అడ్డుకట్ట వేసిన సర్కారు

కుమ్రం భీం ఆసిఫాబాద్, : జిల్లాలోని వాగులు.. వంకల నుంచి వృథాగా పోతున్న నీటిని పంటలకు మళ్లించే లక్ష్యంతో రాష్ట్ర సర్కారు చెక్ డ్యామ్‌ల నిర్మాణంపై దృష్టి పెట్టింది. మూడేళ్ల క్రితం రూ. 22.19 కోట్లతో 6 చెక్ డ్యామ్‌లు నిర్మించగా, 785 ఎకరా లకు సాగునీరందుతున్నది. అలాగే రెండేళ్ల క్రితం మరో రూ.126.70 కోట్లతో 36 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం ప్రారంభించింది. ఇందులో ఇప్పటికే 11 చెక్‌డ్యామ్‌లు దాదాపు పూర్తయ్యాయి. మిగతావి నిర్మాణం లో ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 700 ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. ఇటీవల ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 3 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ. 971.00 లక్షలు, సిర్పూర్ నియోజకవర్గంలో 4 చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి రూ.1278.50 లక్షలతో ప్రతిపాదనలు పంపించారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు యాసంగి పంటలకు వరంగా మారుతున్నాయి. రైతులు మోటార్లు ఏర్పాటు చేసుకొని వాగుల్లోని నీటిని యాసంగి పంటలకు అందిస్తున్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలతో ఇది వరకు వాగులో నీరంతా వృథాగా పోయేది. ఒక్క వానకాలం పంటే వేసేటోళ్లం. చెక్‌డ్యామ్ నిర్మించినప్పటి నుంచి యేటా రెండు పంటలు సాగు చేస్తున్నం. వాగులో మార్చి, ఏప్రిల్ నెలల వరకు కూడా నీరు ఉంటుంది.
చెక్‌డ్యామ్ నిర్మించి నీటిని పోలాలకు మళ్లించడం గొప్ప విషయం. భూగర్భ జలాలు పెరిగి బోర్లలో కూడా పుష్కలంగా నీళ్లుంటున్నయ్. ఇంత మంచి ఆలోచన చేసిన సర్కారుకు రుణపడి ఉంటాం. ఖమాన వాగులో వేసవిలో కూడా నీరు ఉంటుంది. చెక్‌డ్యామ్ నిర్మించక ముందు నీరంతా వృథాగా పోయి పెద్దవాగులో కలిసేది. చెక్‌డ్యామ్ నిర్మించినప్పటి నుంచి పంటలకు ఢోకా లేకుంటైంది. పుష్కలంగా నీరుంటుంది. మోటర్లు పెట్టుకొని యాసంగి పంటలకు వాడుకుంటున్నం. నేను ఈ సారి జొన్న పంట వేసిన. తెలంగాణ రాకముందు మా బాధలను పట్టించుకున్నోళ్లు లేరు. సీఎం కేసీఆర్ రైతులకు ఎంతో మేలు చేసే పనులు చేస్తున్నడు.



# ప్రత్యేక నిధులు.. ప్రగతికి మార్గాలు



నేరడిగొండ : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మండలంలో ప్రత్యేక అభివృద్ధి నిధులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రోడ్లు శరవేగంగా సాగుతున్నాయి. సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాలు, ప్రహరీ, డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు చకచకా సాగిపోతున్నాయి. దీంతో అంతర్గత రోడ్ల సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 27 గ్రామాలకు గాను రూ.1.50 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామ పంచాయతీల వారీగా రూ.10 నుంచి 20 లక్షలు వెచ్చించింది. దీంతో ఆయా గ్రామాల్లో అంతర్గత రోడ్ల సమస్యలు తీరనున్నాయి. ఇందులో బొందిడి, బోరిగాం, బుగ్గారం (బీ), చించోలి, ధన్నూర్(డీ), ఇస్పూర్, కిష్టాపూర్, కొర్టికల్(బీ), కుంటాల(బీ), లఖంపూర్, మథురతండా, నాగమల్యాల్, పట్‌పడితండా, పీచర, రాజులతండా, రేంగన్‌వాడి, శంకరాపూర్, సావర్‌గాం, సుర్దాపూర్, అద్దాల తిమ్మాపూర్, సేవాదాస్‌నగర్, నారాయణపూర్, నేరడిగొండ, యాపల్‌గూడ, తర్నం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధులతో సమావేశమై ఏఏ పనులు చేపట్టాల్లో ప్రతిపాదనలు తయారు చేసి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. ఇందుకోసం సర్పంచ్‌ల నుంచి ఎంపీడీవోల ద్వారా ప్రతిపాదనలు తీసుకున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. రోడ్ల పనులు మండలంలో చకచకా జరుగుతున్నాయి.

# వార్డెన్ల కొరత.. విద్యార్థుల వెత



జనగామ : నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలను ఏర్పాటు చేసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, వార్డెన్ల కొరత కారణంగా సంక్షేమ వసతిగృహాలు సమస్యల నిలయాలుగా మారాయి. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖలకు చెందిన 40 వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో వందలాది మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. మరికొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉండడంతో వసతిగృహాల నిర్వహణపై ప్రభావం పడుతోంది. చాలా వసతిగృహాల్లో వర్కర్లే వార్డెన్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. ఒక్కో వార్డెన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఎక్కడా సరిగ్గా పనిచేయని పరిస్థితులు నెలకొన్నాయి. రెగ్యులర్ కుక్, కమాటీ, ఇతర పోస్టులను భర్తీ చేయకపోవడంతో భోజనం తయారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పలువురిని నియమిస్తుండడంతో నిర్వహణ వారి చేతుల్లోకి పోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో వార్డెన్లు నిర్వహించే విధులు రద్దయ్యాయి. ఉదయం ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు నిర్వహించే విద్యార్థుల వ్యాయామం, స్టడీ అవర్స్ సకాలంలో అల్పాహారం అందడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. సాయంత్రం ఐదు నుంచి తొమ్మిది గంటల వరకు స్టడీ అవర్స్, హోంవర్క్, పర్యవేక్షణ, మోటివేషన్, విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ ప్రక్రియలు కొనసాగడం లేదు. జిల్లాలో ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ వసతిగృహాల్లో సుమారు 20 మంది ఇన్‌ఛార్జి వార్డెన్లు ఉన్నారు. సంక్షేమ వసతిగృహాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కొన్నింటిలో తాగునీరు, తదితర సదుపాయాలు కరవయ్యాయి. శిథిలావస్థకు చేరిన గదుల్లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. విద్యుత్తు సమస్యలు నెలకొన్నాయి. స్నానాల గదులు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. కొన్ని వసతిగృహాల్లో విద్యుత్తు తీగలు బయటకు వేలాడుతూ యమపాశాలను తలపిస్తున్నాయి. అడిగే వారు లేక, బాగు చేయించే వారు లేక విద్యార్థులు సర్దుకుపోతున్నారు. నిత్యం ఏదో ఒక సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పర్యవేక్షణ లోపంతో గతంలో పలు ఘటనలు జరిగాయి. అలాంటివి పునరావృతం కాకుండా ఇప్పటికైనా ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలపై దృష్టి సారించి పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు. సంక్షేమ వసతిగృహాల్లో వార్డెన్ల కొరత ఉన్నప్పటికీ ఇన్‌ఛార్జులను నియమించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని సంక్షేమశాఖల అధికారులు కొర్నేలియస్, రవీందర్ పేర్కొన్నారు. వార్డెన్ల ఖాళీల భర్తీ ప్రభుత్వ పరిధిలో ఉందన్నారు.

# ఉన్నతీకరించినా.. అరకొర సౌకర్యాలే..!



మహబూబాబాద్, :వైద్యశాలకు వచ్చే రోగులకు అవసరమైన పరీక్షలు, శస్త్రచికిత్సలను చేసేందుకు ఉపయోగించే ఆధునిక పరికరాలను అందిస్తేనే ప్రయోజనం కలుగుతుంది. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన గూడూరు, గార్ల మండల కేంద్రాల్లో రూ. కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన సామాజిక ఆరోగ్య కేంద్రా(సీహెచ్‌సీ)ల్లో పూర్తిస్థాయిలో అత్యవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో రోగులు అసౌకర్యాలకు గురవుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సామాజిక ఆరోగ్య కేంద్రాలుగా స్థాయి పెంచిన ప్రభుత్వం వైద్యశాలలకు పరికరాలు, పలు విభాగాల్లో వైద్య నిపుణులను నియమించాల్సి ఉంది. అందుబాటులో సర్కారు ఆసుపత్రి ఉన్నా.. సదుపాయాలు లేక దూరప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఏజెన్సీవాసులు పరుగెత్తాల్సిన పరిస్థితి నెలకొంది. గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ వైద్య పరికరాల కొరతే అసలు సమస్యగా మారింది. అలాగే వివిధ విభాగాలకు సంబంధించిన వైద్యులు కూడా పూర్తి స్థాయిలో లేరు. ప్రతి రోజు వందకు పైగా రోగులు వచ్చే ఈ ఆసుపత్రిలో అంతంతే వైద్య సేవలు అందుతున్నాయి. సీహెచ్‌సీ వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు స్కానింగ్ యంత్రం లేకపోవడంతో సమీపంలో ఉన్న అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అవసరమైనప్పుడు ఆ యంత్రాన్ని తీసుకుని పరీక్షలు నిర్వహించాక మళ్లీ అక్కడకు పంపిస్తున్నారు. సాధారణ ఎక్స్‌రే యంత్రాన్ని ఏర్పాటు చేశారు. వాటిలో ఉపయోగించే ఎక్స్‌రే ఫిల్మ్‌ను ప్రభుత్వం సరఫరా చేయక పోవడంతో ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయి. అందువల్ల ఈ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్‌రే యంత్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. శస్త్ర చికిత్సలకు అవసరమైన ఆధునిక పరికరాలను సమకూర్చాలి. పది పడకలతో ఐసీయూ, 3 పడకలకు వెంటిలేటర్లు ఏర్పాటు చేశారు. వీటిని పర్యవేక్షించేందుకు సంబంధిత వైద్య నిపుణులు జనరల్ ఫిజీషియన్, ఫల్మనాలజిస్ట్, మత్తు వైద్య నిపుణులను నియమించా లి. రేడియాలజిస్ట్‌ను కూడా డిప్యూటేషన్, ఒప్పంద పద్ధతిలో కాకుండా పూర్తి స్థాయిలో నియమించాల్సి ఉంది. ఈ ఆసుపత్రిలో ప్రభుత్వం ఎలాంటి వైద్య పరికరాలను అందించలేదు. వివిధ సంస్థలు, దాతలు అందించిన ఆక్సిజన్ ప్లాంట్, ఇతర పరికరాల ద్వారానే రోగులకు సేవలు అందుతున్నాయి. గార్లలో రూ. 5 కోట్ల వ్యయంతో 30 పడకలతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో శస్త్రచికిత్సలు చేసే పరికరాలు లేవు. రోజూ ఈ ఆసుపత్రికి సుమారు వంద నుంచి 150 మందికిపైగా రోగులు వస్తుంటారు. వైద్య పరికరాలు లేకపోవడంతో కేవలం పరీక్షలు చేయించుకునే వెళుతున్నారు. ఈ ఆసుపత్రిలో ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరికరంతో పాటు శస్త్రచికిత్సలు చేసేందుకు వినియోగించే పరికరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పరికరాలను అందించేందుకు ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ రూ. 20 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినా ఇంతవరకు అమలు కాలేదు. మత్తు వైద్యనిపుణుడు, గైనకాలజిస్ట్, ఆప్తాల్మజిస్ట్, ఆర్థోపెడిక్, దంత వైద్య నిపుణుడు, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్‌ను విధులు నిర్వహించే విధంగా నియమించాల్సి ఉంది.

# సంఘం అభివృద్ధికి ‘సహకారం’



ములుగు:వ్యాపారపరంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తాడ్వాయి సహకార సంఘానికి ప్రభుత్వం చేయూతనందిస్తోంది. వ్యాపారానికి ఏమాత్రం అనుకూలత లేని ఈ మండలంలో పదేళ్లుగా అమ్మకాలు, కొనుగోళ్లలో సహకార సంఘం మంచి లాభాలు సాధిస్తోంది. దీనిపై దృష్టిసారించిన ప్రభుత్వం సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రూ.36 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో తాడ్వాయిలోని కార్యాలయ భవన విస్తరణ, కాటాపురంలో నూతన భవన నిర్మాణం చేపట్టారు. తాడ్వాయి మండలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీనిపై దృష్టిసారించిన సహకార సంఘ పాలకవర్గం వానాకాలం, రబీ సీజన్‌లలో వరి విత్తనాలు, ఎరువుల విక్రయాలు ప్రారంభించింది. వీటితో పాటు ధాన్యం కొనుగోళ్లు పెద్ద మొత్తంలో చేపట్టడంతో లాభాలు పెరిగాయి. అమ్మకాలు, కొనుగోళ్ల కారణంగా ప్రస్తుతమున్న భవనం ఏమాత్రం సరిపోవడం లేదు. సమస్యను గుర్తించిన జిల్లా అధికారులు ప్రస్తుత భవనంపై ఒక అంతస్తు నిర్మించేందుకు రూ.8 లక్షలు మంజూరు చేశారు. సంఘానికి వచ్చే లాభం నుంచి మకొన్ని నిధులు వెచ్చించి పనులు ప్రారంభించారు. మండలంలో ఎక్కువ క్రయ విక్రయాలు కాటాపురంలో జరుగుతున్నాయి. ఈ గ్రామంలో ధాన్యం, గోనె సంచులు, ఎరువులు నిలువ చేసుకోవడం సంఘానికి ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను గుర్తించిన అధికారులు రూ. 28 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో పంచాయతీ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో భారీ గోదాంను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే రైతులకు, సంఘానికి ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. కాటాపురం ప్రాంత రైతులు ఎరువుల కోసం మండలకేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదు. సంఘానికి వచ్చే ఎరువుల నిల్వల్లో కొంత కాటాపురంలో దిగుమతి చేసి రైతులకు విక్రయిస్తామని పీఏసీఎస్ ఛైర్మన్ పులి సంపత్ తెలిపారు.

# నిబంధనలు కఠినం.. అవగాహన లేకుంటే అనర్థం



లక్షెట్టిపేట: అవగాహన ఉండి గతంలో లైసెన్సు తీసుకున్న వారు మాత్రమే తిరిగి పునరుద్ధరించుకుంటున్నారు. వీరిలో బ్యాంకు రుణాలు, ఇతర అవసరాలు ఉన్న వారు ధ్రువీకరణ పత్రాలు అవసరమైనందున ట్రేడ్ లైసెన్స్ పొందుతుండగా మిగతా వారు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గతంతో పోలిస్తే ఒకే సారి పెద్ద ఎత్తున లైసెన్సు రుసుము వసూలు చేస్తున్నారన్న కారణంగా వ్యాపారులు ముందుకు రావడం లేదు. జిల్లా వ్యాప్తంగా కొత్తగా ట్రేడ్ లైసెన్స్ తీసుకున్న వారి సంఖ్య పరిమితంగానే ఉంది. గతంలో తీసుకున్న వారు ఏటా పునరుద్ధరించుకుంటుండగా మిగతా వారు అవసరం అనుకుంటే తప్ప లైసెన్సులు తీసుకోవడం లేదు. జిల్లా వ్యాప్తంగా చిన్న దుకాణాల యజమానులు మాత్రమే ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకుం టుండగా పెద్ద పెద్ద వాణిజ్య సముదాయాలు, సినిమా హాళ్లు, హోటళ్లు, రైస్ మిల్లుల యజమానుల్లో చాలా వరకు లైసెన్స్ తీసుకోకపోవడం గమనార్హం. ఉమ్మడి జిల్లాలో ఏ పురపాలికలో కూడా ఇప్పటి వరకు కొత్తగా 25 శాతానికి మించి వ్యాపారులు కొత్తగా లైసెన్స్ తీసుకోకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. జిల్లా అదనపు పాలనాధికారి రాహుల్ ప్రోత్సాహం, మున్సిపల్ అధికారుల ప్రత్యేక చొరవ కారణంగా లక్షెట్టిపేటలో ట్రేడ్ లైసెన్స్ తీసుకున్న వ్యాపారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 638 మంది ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సి ఉందని మున్సిపల్ సిబ్బంది గుర్తించారు. గత ఏడాది మే నాటికి 11 మంది మాత్రమే ట్రేడ్ లైసెన్స్ పొందగా ప్రస్తుతం వారి సంఖ్య 191కి చేరింది.

# నత్తనడకన చెక్‌డ్యాంల నిర్మాణం



హుజూరాబాద్: వరదను ఒడిసిపట్టేందుకు వీలుగా నిర్మిస్తున్న చెక్‌డ్యాంల నిర్మాణ పనులు నత్తకు నడక నేర్పుతున్నాయి. కొరవడిన అధికారుల పర్యవేక్షణ, గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల ఆగుతూ.. సాగుతూ.. పనులు కొనసాగుతున్నాయి. రెండేళ్లు దాటినా పనుల్లో పురోగతి కనిపించడం లేదు. ఇటీవల ఈఎన్‌సీ(జనరల్) మురళీధర్‌రావు చెక్‌డ్యాంల పరిస్థితిపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. మే 31 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతోనైనా చెక్‌డ్యాంల పనులు గడువులోగా పూర్తవుతాయా  అనేది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలోని మానేరు వాగు, ఇతర వాగులపై రూ.174 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 28 చెక్‌డ్యాంల పనులు రెండేళ్లు దాటినా పూర్తి కావడం లేదు. 2020లో టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి-2021లోనే పూర్తి చేయాల్సి ఉన్నా జాప్యం జరిగింది. మరోరెండుసార్లు గడువు పొడిగించినా అదే నిర్లక్ష్యం. 31.05.2022లోగా పనులు పూర్తయ్యేలా ఈఎన్‌సీ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ ఇంతవరకు కనీసం ఒక్కటి కూడా పూర్తికాలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కరీంనగర్ వంతెన, చేగుర్తి, బొమ్మకల్-1, బొమ్మకల్-2లోని మానేరు వాగుపై రూ.77.24 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అయిదు చెక్‌డ్యాంలు 70 శాతానికి మించి పూర్తి కాలేదు. కేశవపట్నం, గద్దపాక, ఆర్కండ్ల వాగులపై రూ.8.70 కోట్లతో చేపడుతున్న మూడు చెక్‌డ్యాంలు 55 శాతం నుంచి 70 శాతం మధ్య పనులే పూర్తయ్యాయి. ఆర్కండ్ల చెక్‌డ్యాం వరదలకు కొట్టుకుపోయింది. లింగాపూర్, వేగురుపల్లిలోని మానేరు వాగుపై రూ.39.48 కోట్లతో నిర్మించే రెండు చెక్‌డ్యాంలు 65 శాతం నుంచి 75 శాతం పూర్తయ్యాయి. ముగ్దంపుర ఇరు కుల్ల వాగుపై రూ.6.32 కోట్లు, నల్లగుంటపల్లిలోని ఇరుకుల్లవాగు, గోపాల్‌పూర్ నగునూరు వాగుపై రూ.16 కోట్లతో నిర్మిస్తున్న మూడు చెక్‌డ్యాంల పనులు ఇటీవలే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి కల్వల వాగుపై రూ.4.70 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులు రెండేళ్లు దాటినా 66 శాతమే పూర్తయ్యాయి. బ్రాహ్మణపల్లి కల్వల వాగుపై రూ.3.36 కోట్లతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం 70 శాతమే పూర్తయింది. ఇల్లందకుంట మండలం వాగొడ్డు రామన్నపల్లి, మల్యాల-1, మల్యాల-2, పాతర్లపల్లి-1, పాతర్లపల్లి-2, జమ్మికుంట మండలంలోని మడిపల్లి వాగులపై రూ.7.52 కోట్లతో ఆరు చెక్‌డ్యాంల పనులు 80 శాతానికి మించలేదు. కమలాపూర్ మండలం నేరెళ్ల, శనిగరం, గూడూరు వాగులపై రూ.12.04 కోట్లతో నిర్మించే నాలుగు చెక్‌డ్యాంలు 90 శాతం పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. హుజూరాబాద్ మండలంలో నాలుగు చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.4.31 కోట్లు మంజూరవగా జూపాకలో పనులు నిలిచిపోయాయి. కనుకులగిద్దలో పనులను రద్దు చేశారు. రాంపూర్‌లో కేవలం 40 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి. 2020లో కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల చెక్‌డ్యాంలు దెబ్బతిన్నాయి. తిరిగి పనులు చేయాలంటే ఒప్పందంలోని నిధుల కంటే రెట్టింపు అవుతుందని, తాము నష్టపోతామంటూ గుత్తేదారులు చేతులెత్తేశారు. లస్మక్కపల్లి వాగుపై చెక్‌డ్యామ్ సీసీ, ఆఫ్రాన్ పూర్తిగా ధ్వంసమైంది. రామకృష్ణాపూర్‌లో వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ కట్ట వరదలకు తెగి ఫ్లడ్‌బ్యాంకు దెబ్బతింది. పోతిరెడ్డిపల్లి వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ సీసీ వరదల వల్ల పూర్తిగా దెబ్బతింది. మర్రిపల్లిగూడెంలో నిర్మించిన చెక్‌డ్యామ్‌కు ఫ్లడ్‌బ్యాంకు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో 12 గజాల లోతుకు కోతకు గురైంది. గోపాలపూర్‌లో నిర్మించిన చెక్‌డ్యామ్ ఫ్లడ్‌బ్యాంకు, సీసీ పూర్తి దెబ్బతింది. నేరెళ్లలో నిర్మించిన చెక్‌డ్యామ్ వరదలకు పూర్తిగా దెబ్బతింది. బాడివాల్, ఆఫ్రాన్ బీములు, అపార్ట్‌మెంట్ రింగ్స్, సీసీ కొట్టుకుపోయాయి.

# ప్యాకింగ్‌కు నిబంధనలున్నాయి..



కరీంనగర్: మార్కెట్‌లో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పలు కంపెనీలు, వ్యక్తులు వివిధ రకాలు వస్తువులు, ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తుంటాయి.కొందరు ఇక్కడే మోసాలకు తెరలేపుతున్నారు. తూకం, కొలతల్లో తేడాలు, చిరునామా లేని చిరుతిండి ఆహార పధార్థాల పొట్లాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. ప్యాకింగ్ ద్వారా విక్రయాలు : తినుబండారాలు, వస్తువులు ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. చాలా సంస్థలు ప్యాకెట్లపై వివరాలు ముద్రించడం లేదు. దీంతో వినియోగదారులకు ఆ వస్తువుకు సంబంధించి సమాచారం తెలియని పరిస్థితి ఉంటుంది. కిరాణ దుకాణాలు, కొన్ని సూపర్‌మార్కెట్లలో ప్యాకెట్ల రూ పంలో విక్రయించే వాటిపై తయారీదారు చిరునామా, ప్రమాణాలు, ఇతర వివరాలు ఉండటం లేదు. పాతవాటిని తొలగించి కొత్త స్టిక్కర్లు వేస్తూ ఇష్టం వచ్చినట్లు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గడువుకు ముందే వస్తువు, తినుబండారాలు చెడిపోతే ప్యాకెట్లపై ఉన్న వివరాల ఆధారంగా (కస్టమర్ కేర్) తయారీదారుడికి ఫోన్ చేసి అడిగే అవకాశం ఉంటుంది. ఇలా ఇది వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుంది. జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకోవచ్చు. వ్యాపార సంస్థలు, కంపెనీలు తమ వస్తువులు ప్యాకింగ్ రూపంలో విక్రయించాలని అనుకుంటే తూనికలు కొలతల శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్యాకింగ్ విధానానికి సంబంధించి ప్రభుత్వం నిబంధనల్లో మార్పు చేసిం ది. ప్యాక్‌పై పూర్తి వివరాలు ముద్రించడంతో పాటు గ్రాము నుంచి కిలో వరకు ఎంత ధర పలుకుతుందో ప్యాక్‌పై వేయాలని పేర్కొంది. ఉదాహరణకు.. కిలో చక్కెర ప్యాకెట్ తీసుకుంటే గ్రాముకు ఎంత పడుతుంది, 25 కిలోల బియ్యం సంచి తీసుకుంటే కిలోకు ఎంత ధర పడుతుందో కొనుగోలుదారుడికి తెలిపేలా ముద్రించాల్సి ఉంటుంది. దీంతో వినియోగదారుడికి ఏ కంపెనీ ధర ఎంత పడుతోంది సులువుగా తెలుస్తుంది. ఈ విధానం గతేడాది నవంబర్ నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశాలు వచ్చినట్లు ఆ శాఖ వర్గాలు తెలిపాయి. మార్కెట్, దుకాణాలల్లో తూకంలో మోసం, సిలిండర్‌లో పరిమాణం కన్న గ్యాస్ తక్కువగా ఉండటం, పెట్రోల్ బంక్‌లో పెట్రోలు, డీజిల్ తక్కువగా వస్తున్నట్లు అనుమానం ఉంటే ఫిర్యాదు చేయాలని తూనికలు, కొలతల శాఖ సహాయ కంట్రోలర్ విజయసారథి తెలిపారు. ఫిర్యాదులు అందితే తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. బిస్కెట్లు, బ్రెడ్, పాలు, పెరుగు, చిప్స్, మిఠాయి, చిరుధాన్యాలు, నూనె, ఇతర ఆహార పదా ర్థాలు, వస్తువులు ఇలా.. ఏదైనా ప్యాకింగ్ రూపంలో ఉంటే కంపెనీ చిరునామా, వస్తువు పేరు, పరిమాణం, అందులో ఏమేమి ఉన్నాయి, విక్రయించే ధర, పిన్‌కోడ్‌తో సహా వస్తువు తయారీ కేంద్రం చిరునామా, డిక్లరేషన్, చరవాణి నంబర్, కస్టమర్‌కేర్ వివరాలు తప్పనిసరిగా ఉండాలి. పూర్తి వివరాలను ఒకేచోట ముద్రించాలి. వేర్వేరుగా ముద్రిస్తే అందుకు గల కారణాలను ప్యాక్‌పై రాయాలి. ప్యాకింగ్‌పై ముద్రించిన వివరాలపై చెరిపివేతలు, పాతవి తొలగించి కొత్తవి వేయడం, స్టిక్కర్లు వేయడం లాంటివి చేయకూడదు.

# మొక్కజొన్న ధర ఆశాజనకం



చేగుంట:జిల్లా వ్యాప్తంగా 3,039 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. ఉత్పత్తులు చేతికి వస్తుండటంతో ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.1,962గా ప్రకటించింది. బహిరంగ మార్కెట్‌లో రూ.2,200 పలుకుతోంది. ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు వ్యాపారులకే విక్రయిస్తున్నారు. దాణా పరిశ్రమల్లో విక్రయిస్తే క్వింటాకు రూ.2,400 వరకు ఉంది. రైతులు మొక్కజొన్న జూళ్లు తీసి, పలు చోట్ల రహదారులపై, పొలం వద్ద ఎండబెడుతున్నారు. ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని పేర్కొంటున్నారు. చేగుంట మండలం కర్నాల్‌పల్లి, బోనాల, మక్కరాజుపేట, చందాయిపేట, ఇబ్రహీంపూర్, బి.కొండాపూర్, చిన్నశివునూర్ తదితర గ్రామాల్లో మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. రెండేళ్ల క్రితం వరకు యాసంగిలో తక్కువగా సాగయ్యేది. గతేడాది నుంచి మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. ఉత్పత్తులను కొనుగోలు చేసిన వ్యాపారులు ఫౌల్ట్రీలకు అమ్ముతున్నారు. గతంలో వానాకాలంలో చాలా మంది రైతులు మొక్కజొన్న సాగుచేసేవారు. ప్రస్తుతం నీటి వనరులు ఎక్కువగా ఉండటంవల్ల వరి వైపు మొగ్గుచూపడంతో వీటి కొరత ఏర్పడింది. అందువల్ల వాటి ధర పెరుగుతూ వస్తోంది. దీంతో యాసంగిలో మొగ్గు చూపారు.

# వేతనాలందక వెతలు!



రాజంపేట:జిల్లాలోని గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం సబ్‌డివిజన్ కేంద్రాల్లోని ల్యాబ్‌అసిస్టెంట్లుగా పనిచేస్తున్నవారికి గత ఆరు నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు జీతాలు చెల్లించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు నివేదించినా ఫలితం లేదనివారంతా వాపోతున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కేంద్రాల్లోని నీటి పరీక్ష కేంద్రాల్లో 60 మంది పనిచేస్తున్నారు. వీరందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతి నెలా తాగునీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్ష సమయంలో ఎలాంటి లోపాలున్నా అధికారులకు తెలిపి వాటికి పరిష్కారా లు తెలపడం వారి పని. ప్రతి ల్యాబ్‌లో ఆరుగురు పనిచేస్తున్నారు. వీరికి వివిధ స్థాయిలు బట్టి రూ.15 వేల నుంచి రూ.21,500 వరకు వేతనా లిస్తుండగా, గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంపై వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**